VISALANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు ఒక అణా రిజిష్టరు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: శనివారం మే 19, 1956 ★ సంచిక 36

తిరువాన్కూర్ కొచ్చిన్ రాష్ట్రానికి సంబంధించిన శాసనాలు

చేయడానికి రాష్ట్రపతికి అధికారమిస్తూ బిల్లు

న్యూఢిల్లీ, మే 18

తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్రానికి సంబంధించిన శాసనాలను చేసేందుకు రాష్ట్రపతికి అధికారం యిస్తూ లోక్ సభలో నేడు వ్యవహారాల మంత్రి ప్రవేశపెట్టిన బిల్లు నేడు ఆమోదించబడింది.

ముస్లిమ్‌లీగు సంస్థ ముస్లిమ్‌ల ప్రయోజనాలకే విరుద్ధం

కొనసాగుతూన్నారు, మే 17

ముస్లిమ్‌లీగును ఇంకా కొనసాగించడం భారత ముస్లిముల ప్రయోజనాలకు ఏ మాత్రం లాభదాయకం కాదని స్పష్టం చేస్తూ ఇక్కడ జరిగిన దక్షిణ భారత ముస్లిముల సదస్సు ఒక తీర్మానం చేసింది. సభకు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు ఎ. యస్. అల్లా పిచ్చై అధ్యక్షత వహించారు.

వ్యక్తుల ఆదాయాలకు పరిమితిసేర్పరచడానికి నెహ్రూ విముఖత

ఉద్యోగుల వేలజీతం రూ 1800 కంటే హెచ్చుండరాదనడం విచిత్రమైన ప్రతిపాదనట

కాంగ్రెస్ సభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానానికి ప్రధాని ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, మే 18

ఆదాయాలకు పరిమితి పెట్టాలన్న దృక్పథం సరియైనదికాదనీ, ఆదృక్పథం కొందరికి మానసికంగా తృప్తినివ్వగల దేమోగాని ఆచరణలో అమలు జరుపగలిగేదిమాత్రం కాదని నేను రాజ్యసభలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ అన్నారు.

వ్యక్తుల ఆదాయాలు నెలకు 2000 రూపాయలకు మించరాదని ఒక పరిమితి పెట్టాలని కోరుతూ ప్రతిపాదించండిన ఒక అనధికార తీర్మానంపై నేడు రాజ్యసభలో చర్చ కొనసాగింది. ఈ తీర్మానాన్ని ఒక కాంగ్రెస్ సభ్యుడు ప్రతిపాదించారు.

చర్చలో ప్రధాని నెహ్రూ జోక్యం కల్పించుకొని మాట్లాడుతూ సోషలిజమంటే అందరినీ దరిద్రుల దశకు తీసుకొని వెళ్లడమని నిర్వచనం చెప్పుకోరాదని అన్నారు.

పబ్లిక్ ఉద్యోగికి నెలకి 1800 రూపాయలకంటే హెచ్చుజీతం వుండరాదన్న తీర్మానంలోని అంశాన్ని శ్రీ నెహ్రూ ఉపన్యసించి యిలా అన్నారు:

ఉద్యోగుల విషయంలో తీర్మానంలోని ప్రతిపాదన చాల విపరీతమైన ధోరణిలో వున్నదని నేను తలుస్తున్నాను. కొంతమంది ఉద్యోగులకు హెచ్చుజీతాలనుచెల్లించుతున్నారన్నమాట నిజమే నాకు తెలుసు. అలాగే ఉద్యోగులలో అత్యధికులకు ఎక్కువగా చెల్లించడంలేదని కూడా నాకు తెలుసు. కాని ఇదే రకమైన అభ్యర్థనల ప్రపంచంలోని చాల దేశాల్లోని ఉద్యోగులకు చెల్లించేదానికంటే మనం చాల తక్కువ చెల్లిస్తున్నాం.

అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం

బొంబాయి, మే 18

అహ్మదాబాద్ నిలయంగా కరాచీకి ఇక్కడనుంచి బయలుదేరిన ఒక విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో కూలిపోయింది.

విమానంలో 16 మంది ప్రయాణీకులున్నారు. చిన్నచిన్న గాయాలు తప్ప ఎవరికీ ప్రమాదం కలగలేదు. విమానబోదకునికీ, రేడియో ఆఫీసరుకీ మాత్రం మోస్తరుగాయాలు తగిలాయి.

ఈ ప్రయాణీకులలో కరాచీకి వెళ్ళేవారు 5 గురే. మిగతావారు అహ్మదాబాదు ప్రయాణీకులు. బొంబాయినుంచి వెంటనే మరొక విమానం అహ్మదాబాదుకు బయలుదేరింది. అది కరాచీకి ప్రయాణీకులను తీసుకొనిపోతుంది.

మద్రాసు లేబరు ఆఫీసర్ల సభ

మద్రాసు, మే 17

మద్రాసురాష్ట్ర లేబరు ఆఫీసర్ల సభ నేడిక్కడ ప్రారంభమైంది. ఇది మూడురోజులపాటు సాగుతుంది. మద్రాసు కార్మికమంత్రి భక్తవత్సలం సమావేశాన్ని ప్రారంభించారు.

కార్మిక చట్టాలను, కార్మిక న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులనూ అమలు జరపనివారికి జరిమానాలే కాకుండా జైలు శిక్షలుకూడా విధించాలన్న సూచనను ఈసమావేశంలో చర్చిస్తారు.

ఆయా సంస్థల లాభ నష్టాల లెఖ్ఖలను తనిఖీచేసే అధికారం లేబరు ఆఫీసర్లకు వుండాలా అక్కరలేదా? వ్యవసాయ కూలీలకుకూడా సారిశ్రామిక తగాదా చట్టం వర్తిస్తుందా లేదా? అనే సమస్యలను ఈ సమావేశంలో చర్చిస్తారు.

ఒక పరిశ్రమకు ఒకే కార్మిక సంఘం వుండాలన్న బిల్లును గురించి ఇప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి భక్తవత్సలం ఈ సమావేశంలో చెప్పుకొంటారు.

1960 నుంచి సింహళభాషను రాజభాషగా చేసే బిల్లును పాలకవర్గపార్టీవారు తయారుచేశారు. ఇది వచ్చే నెలలో పార్లమెంటులో ప్రతిపాదించబడుతుంది.

వెనుకబడిన దేశాలకు కలిసికట్టుగా సహాయం

మాస్కో చర్చలలో ఫ్రెంచి నాయకుల ప్రతిపాదనపై సోవియట్ పరిశీలన

మాస్కో, మే 17

సోవియట్, ఫ్రెంచివారు నేడిక్కడ చర్చలు కొనసాగిస్తున్నారు. వెనుకబడిన దేశాలకు సహాయపడటంలో అన్ని దేశాలు సహకరించేందుకు ఫ్రెంచివారు నేడు ఒక ప్రతిపాదన చేసినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదన ఆసక్తి కలిగిస్తోందని బుల్గానిన్, బుల్గానిన్, కృశ్చేవ్‌లు వ్యాఖ్యానించినట్లు ఆ రాష్ట్రాల సోవియట్ విదేశాంగశాఖ ప్రతినిధి ఇల్యిచేవ్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

"ఈ ప్రతిపాదన ఇప్పుడే సోవియట్ ప్రభుత్వం ముందుంచబడినందున, దానిని కూలంకషంగా పరిశీలిస్తారు" అని ఇల్యిచేవ్ తెలిపారు.

[illegible] ఆర్థిక సహకారానికై సోవియట్ నాయకులు తమ స్వంత ప్రతిపాదనలను కూడా చేశారట. అఖిల యూరప్ ఆర్థిక సహకార ఒప్పందం చేసుకోవాలనే సూచన ఇందులో వుంది. ఈ మాసంలో జెనీవాలో వి. రా. సు. ఆర్థిక సంఘం సమావేశం జరగనున్నదు సోవియట్ ఇట్టి సూచనలనే చేసింది.

నేటి సంభాషణల తర్వాత వెలువడిన ప్రకటనలో, నిరాయుధీకరణ సమస్యపై ఉభయ పక్షాలవారు తమ వాదనలను విస్పష్టంగా తెలుపుకొన్నట్లు పేర్కొన్నారు. నిరాయుధీకరణ మిక్కిలి కీలకమైన సమస్య. ఈ సమస్య పరిష్కారానికి మరింత కృషి చేయడం, ఉభయ ప్రభుత్వాలూ తమ ముఖ్య కర్తవ్యంగా ఎంచుతున్నాయి అని తెలిపారు.

నేటి మధ్యాహ్న సమావేశంలో సమీప, దూరప్రాచ్య సమస్యలను, ఆగ్నేయాసియా సమస్యలను చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలోనే పనే, వెనుకబడిన దేశాలకు సహాయం చేసే ప్రతిపాదనను తెచ్చారట.

[illegible] ప్రభుత్వ [illegible] సోవియట్ విదేశాంగశాఖ ప్రకటనల ద్వారా, బ్రిటిష్ నాయకులతో లండన్‌లో చర్చలు జరిపిన తర్వాతి వెలువరించిన ప్రకటనద్వారా సుస్పష్టం చేయబడిందని బుల్గానిన్ ప్రభృతులన్నట్లు ఇల్యిచేవ్ తెలిపారు.

ఉత్తరాఫ్రికా సమస్యపై ఇంకా చర్చలు జరగలేదని ఆయన చెప్పారు.

నేటి సమావేశం మొత్తం నాలుగు గంటల సేపు జరిగింది. "సంప్రతింపులు జరుగుతున్న పద్ధతి మాకు సంతృప్తికరంగా వున్నది" అని సోవియట్ ఆ తర్వాతి వ్యాఖ్యానించారు.

వ్యవసాయోత్పత్తి కార్పరేషన్ బిల్లు

రాజ్యసభలో ఉత్సాహంతో సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, మే 17

వ్యవసాయోత్పత్తి కార్పరేషన్ బిల్లు నేడు రాజ్యసభలో చర్చకు వచ్చినప్పుడు బిల్లుకు సభ్యులు ఉత్సాహంగా బలపరిచారు.

ఈబిల్లు కేంద్ర జాతీయ సహకార అభివృద్ధి, మార్కెటింగ్ బోర్డును స్థాపించేందుకు అవకాశ మిస్తుంది. ఉత్పత్తినీ, సరకులను నిల్వ చేయడానికీ, సహకార సంఘాల ద్వారా ఎగుమతి వ్యాపారం సాగించడానికీ ఈ బిల్లు తోడ్పడుతుంది.

అయితే ఇందుకోసం ఏర్పడే బోర్డులో అనధికారులకు ప్రాతిధ్యాన్ని హెచ్చించాలని సభ్యులు తమ ప్రసంగాల్లో కోరారు. ప్రొఫసర్ యస్. ఆర్. మల్కానీ (నామినేటెడ్) మాట్లాడుతూ ఈ బిల్లు ద్వారా బోర్డులో అధికారుల ఆధిపత్యమే వుండటం తనకేమీ బాగుండి లేదన్నారు.

హైద్రాబాద్ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వీరమాచనేని ప్రసాదరావు మాట్లాడుతూ బోర్డులో అనధికారులు హెచ్చుగా వుంటే అది రైతాంగపు అవసరాలకు ఎక్కువగా ప్రాతినిధ్యం వహించేదిగా వుండగలదని సూచించారు.

వ్యాపార పంటలపై విశేష గుత్తపెట్టుబడిదారుల ప్రాబల్యాన్ని తగ్గించాలని కూడా ఆయన కోరారు.

శ్రీ యస్. యస్. మహంత్ (నామినేటెడ్) ఈ బిల్లును తీసుకొని రావడంలో ఇంత జాగు చేసినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇలాంటి బిల్లు అమల్లోకి రాకపోవడంవలన ఇప్పటికన్నా రైతులు ఎంతెగానో నష్టపడిపోవలసి వచ్చిందన్నారు.

అంతకుముందు ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ బిల్లును సభలో ప్రవేశపెట్టుతూ యంత్రాలద్వారా వ్యవసాయోత్పత్తిని చైనాలో అభివృద్ధిచేస్తూన్న పద్ధతిని తాను శ్రద్ధగా గమనించుతున్నానన్నారు. అయితే చాలకాలం వరకు వ్యవసాయ రంగంలో యంత్రాలను ప్రవేశపెట్టడం సాధ్యంకాదని తాను భావిస్తున్నానని చెప్పారు. మరికొంతకాలం భారతీయ వ్యవసాయం పశువులపైనే ఆధారపడవలసి వస్తుందన్నారు.

శ్రీ యస్. జి. రంగా మాట్లాడుతూ పెద్దఎత్తున వ్యవసాయ క్షేత్రాలను ప్రభుత్వం స్థాపించడం అవసరమన్నారు.

శ్రీ కిషన్‌చంద్ (హైద్రాబాద్) ప్రసంగించడం ప్రారంభించగానే గడియారం పడింది.

అరబ్ రాజ్యాలన్నీ త్వరలోనే చైనాను గుర్తించటం సంభవం

కైరో, మే 17

చైనా ప్రజా రిపబ్లిక్‌ని అరబ్ రాజ్యాలన్నీ గుర్తించాలని, ఈజిప్టు సిఫార్సు చేస్తుందని, అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు. ప్రస్తుతం డమాస్కస్‌లో సమావేశమవుతున్న అరబ్ లీగ్ రాజకీయసంఘంలో ఈజిప్టు ఈ ప్రతిపాదన చేయవచ్చునని అనుకుంటున్నారు.

కిసీసం మూడు అరబ్ రాజ్యాలు-సిరియా, సౌదీ అరేబియా, యెమెన్‌లు త్వరలోనే పెకింగ్‌ని గుర్తించవచ్చునని వీరు చెబుతున్నారు. ఈజిప్టితో ఈ మూడు అరబ్ రాజ్యాలకీ పరస్పర భద్రతా ఒడంబడికలున్నవి. వీటి ప్రకారం ఈ దేశాలు తమ విదేశాంగ విధానాలను సమన్వయపర్చుకోవాలి.

ఈజిప్టు చైనాను గుర్తించడం పాశ్చాత్య వర్గాలకు విస్మయకరమైంది. ఇజ్రాయెల్‌కు జెట్ విమానాలను సరఫరాచేసేందుకు ఫ్రాన్సుకు పాశ్చాత్య రాజ్యాలు అనుమతి ఇవ్వడంవల్ల అందుకు ప్రతిక్రియగా ఈజిప్టు ఈచర్య తీసుకుందని అనుకుంటున్నారు. ఫ్రెంచి ప్రభుత్వం పంపుతున్న జెట్ విమానాలను ఉత్తరఅట్లాంటిక్ కూటమి పర్యవేక్షణ క్రింద నిర్మించడం కూడా ఇందుకొక కారణమని చెప్పవచ్చు.

ఫ్రాన్సుకి వ్యతిరేకంగా కూడా ఈజిప్టు కొన్ని చర్యలు తీసుకోవచ్చునని తెలుస్తున్నది.

ఫ్రాన్సును ఆర్థికంగా సాంస్కృతికంగా రాజకీయంగా బహిష్కరించాలనే ప్రతిపాదనను అరబ్ లీగ్ రాజకీయ సమితి డమాస్కస్‌లో చర్చిస్తున్నది. ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచి విధానాలకు జవాబుగా ఈ ప్రతిపాదన ఉద్దేశింపబడింది.

అమెరికా విదేశ ఆర్థిక సహాయం

కమ్యూనిస్టు దేశాలకు సరకులు పంపేవాటికి వుండదట

వాషింగ్టన్, మే 17

అమెరికా నిర్మించిన కీలక పదార్థాలను కమ్యూనిస్టు దేశాలకు పంపే ఏ దేశానికైనా, ఆర్థిక సహాయం చెయ్యరాదని, అమెరికా శాసనసభ విదేశ వ్యవహారాల సంఘం నేడు నిర్ణయించింది.

కమ్యూనిస్టు దేశాలకు ఎగుమతి చేయరాదనే సరకుల జాబితా అమెరికాలో వున్నంతకంటే చాలా తక్కువగా బ్రిటనులో లేదు. ఇటీవల [illegible] బ్రిటన్ పెకింగ్‌కు పంపింది.

దీన్నుబట్టి విదేశ సహాయానికి అధికారాన్ని ఇవ్వకపోయినప్పటికి సెనెట్ హోదర్ అధ్యక్షతనుకూడా ఈ కమిటీ తిరస్కరించింది.

ఆసియాకు, మధ్యప్రాచ్యానికి సహాయం చెయ్యడానికి ప్రతినిధి హోదర్ 20 కోట్ల డాలర్లను కోరగా అందులో సగాన్ని మాత్రమే కమిటీ మంజూరుచేసింది. ఈ సగాన్ని కూడా రుణాలుగా గాని, మిగిలిపోయిన వ్యవసాయ సరకుల రూపంలో గాని ఇవ్వకపోతే తిప్పునగిదు గ్రాంటుగా ఇవ్వాలని నిర్ణయం చెప్పింది.

అమెరికా స్నేహితులకు ఆయుధాల సహాయానికి 300 కోటి డాలర్లు ఇవ్వాలని, ఐసెన్‌హోవర్ కోరారు. దానిపై విశేష వ్యవహారాల కమిటీ ఇంకా నిర్ణయించలేదు.

'ఆసియా ఆఫ్రికాలజాతీయభావాలను అర్థం చేసుకోండి'

డాలర్లు వర్షించి ప్రయోజనం లేదని అమెరికా కాంగ్రెస్‌లో ఇండొనేషియా అధ్యక్షుడు సోకర్నో హెచ్చరిక

వాషింగ్టన్, మే 17

ఆసియా ఆఫ్రికాలలో ఈనాడు జరుగుతున్న ప్రతి పనికీ జాతీయతాభావమే మూలమైనది. దాన్ని అర్థం చేసుకోనినాడు, ఎన్ని తీయనికబుర్లు చెప్పినా, ఎంతగా డాలర్లను వర్షించినా అది విముఖతకే దారితీస్తుంది అని ఇండొనేషియా అధ్యక్షుడు సోకర్నో అమెరికా శాసనసభలో వక్కాణించారు.

అమెరికాలో 18 రోజులపాటు పర్యటించడానికి వచ్చిన సోకర్నో నేడు అమెరికా ఎగువ దిగువ శాసనసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. పశ్చిమ ఇరియన్ (న్యూగినీ)పై ఇండొనేషియాకు గల హక్కులను [illegible] పునరుద్ఘాటించారు.

అమెరికన్ స్వాతంత్ర్య సమరానికి నాందీవాచకంగా 1775 ఏప్రిల్‌లో లెక్సింగ్‌టన్‌లో పేల్చబడిన తుపాకీ ధ్వని ఇటీవల స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నవారి హృదయాలలోనూ, ఇంకా వలస పాలనలోనే వుండి దానికి పోరాడుతున్నవారి మనస్సులలోనూ ప్రతిధ్వనిస్తున్నదని సోకర్నో పేర్కొన్నారు.

"ఆసియా ఆఫ్రికాలలో మాకు జాతీయతాభావం సజీవమైనది. ఈ ప్రపంచంలో చాలమందికి అది పాతిపడిపోయి వుండవచ్చు. కాని మాకు మాత్రం మా కార్యకలాపాలన్నింటికీ అదే జీవనాడి".

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం అమెరికా విదేశాలకు చేసిన సహాయం భిన్నమైన ఫలితాలను తెచ్చిందని సోకర్నో చెప్పారు. సత్ఫలితాలకు ఉదాహరణగా పశ్చిమ యూరప్ వుంది. అది యుద్ధపు స్థలనుండి కోలుకున్నది. ఇదే సోకర్నో మాటల్లోనే అమెరికా సహాయం జాతీయాభివృద్ధికి తోడ్పడదేమో అనే భావం ప్రబలంగా వుంది.

ఇండొనేషియాకు అందుకాచేసిన సాంకేతిక సహాయానికి ధన్యవాదాలు తెల్పినతర్వాత, తాను నిర్మొహమాటంగా మాట్లాడగోరుతున్నానంటూ ఇలా అన్నారు:

"ఈ కార్యకలాపాలవల్ల శాశ్వత ప్రయోజనాలను ఎలా సాధించడమనే విషయాన్ని అమెరికా, ఇండొనేషియాలు ఆలోచించాలి. ఇది ఆసియాదేశాల్లోని ప్రత్యేక పరిస్థితుల మీద, జాతీయ భావాల అభివృద్ధి మీద ఆధారపడుతుంది. వీటిని ఇప్పుడే అమెరికా అర్థంచేసుకోలేదని భావించడం లేదు.

"విదేశ సహాయ సమస్య వివిధ దేశాలలో వివిధ సూత్రాలపై ఆధారపడుతుంది. ఆయా దేశాలనుగురించి సరియైన అవగాహన లేకుండా, సరుపడేతంలో ఆ ప్రాంత సుస్థితికోసమే సహాయం చేసినప్పటికీ, ఫలితాలు విషమంగానే వుంటాయి. కోట్లకొలది డాలర్లను గుమ్మరించినప్పటికీ పరస్పర సంబంధాలు చెడిపడవు."

[illegible] సహాయాన్ని ఆసియాలో సుస్థిరత ఏర్పడుతోందని సోకర్నో పేర్కొన్నారు. అట్టి సహాయాన్ని అంగీకరించే దేశాలు అమెరికాపై సరాసరి ఆధారపడడానికే అది దారితీస్తుందన్నారు. శాంతి స్వాతంత్ర్య సౌభాగ్యాలకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పోరాటంలో అట్టి దేశాలు నిర్వహించే పాత్ర క్రమంగా సన్నగిలిపోతుందన్నారు.

"ఆసియా ప్రజలకూడా పాశ్చాత్య దేశాలతో [illegible] కోడమే గాక [illegible] కూడా నిలదొక్కుకోవలసి వచ్చింది. ఆ విధంగా వారు తమ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోగలరని" అని ఆయన తెలిపారు.

లంకలో బ్రిటిష్ సైనిక స్థావరాలు

ఏ రూపంలోనూ రూపవని బండారనాయకే ప్రకటన

కొలంబో, మే 17

"బ్రిటన్ ఆధిపత్యంక్రింద కాని, కామన్‌వెల్త్ రాజ్యాల ఆధికారం క్రింద గాని లంకలో ఏవిధమైన సైనిక స్థావరాలూ మేము అంగీకరించము" అని లంక ప్రధాని బండారనాయకే నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

"కామన్‌వెల్త్ రక్షణ పథకం ఏదైనప్పటికీ, సోవియట్ శిబిరానికి వ్యతిరేకంగా పాశ్చాత్య రక్షణ పథకంలో భాగంగానే వుంటుంది" అని కూడ ఆయనన్నారు. కామన్‌వెల్త్‌లో సభ్యత్వం వున్నంతమాత్రంచేత, లంక, కామన్‌వెల్త్ భద్రతా పథకానికి కట్టుబడి వుండవలసిరాదని, భారతదేశం [illegible] మార్గం చూపిందని అన్నారు.

[illegible] బ్రిటిష్ స్థావరాలు వుండరాదనే మా వాంఛను బ్రిటన్ అంగీకరిస్తుందనే విషయంలో మాకు సందేహంలేదు. ఉన్న సమస్యలు ఎక్కువ ఇబ్బంది లేకుండా పరిష్కారాన్ని సిద్ధబాటు చేయకపోవు అని అన్నారు.

ప్రెస్ సమస్యపై ప్రశ్నలకు జవాబు చెబుతూ "వలసప్రజల స్వాతంత్ర్యాలు [illegible] మాకు పూర్తి సానుభూతిగలదు. బ్రిటిష్ వారు ప్రెస్ ప్రజల [illegible] అంగీకరించడం అవసరమని భావిస్తున్నాను. అందువల్ల బ్రిటిష్‌వారికి [illegible] వుండవు" అన్నారు.

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టం

సవరిస్తూ రాజ్యసభలో బిల్లు

న్యూఢిల్లీ, మే 1

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టాన్ని సవరించి, తగురీతిగా అభివృద్ధి పరచేందుకుగాను ఈ వేళ రాజ్యసభలో ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీమతి యస్. చంద్రశేఖర్ ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

గుర్తింపుపొందిన మెడికల్ డిగ్రీలు గల వారికి [illegible] ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ఈబిల్లు అవకాశం యిస్తుంది.

నేపాల్‌లో జరిగే మొదటి జనరల్ ఎన్నికలలో నందు నియోజకవర్గాలు [illegible]

WEEKLY MARKET REPORT

A valuable guide to Investors and all those who are interested in Shares, Cotton, Bullion and Seeds markets. Published every Saturday evening. Contains latest information. Subscription Rs. 10/- per year.

Specimen copy sent free on request:—

SUKHDAYAL RAJKUMAR (PRIVATE) LTD.
Investment Advisers
P.O. Box 67 Bombay 1.

1956 మే 19 శనివారం
దుర్ముఖినామసంవత్సర వైశాఖ శుద్ధ
దశమి రా. 7-22 వర్జ్య ఉ. 6-0

విశాలాంధ్ర

శనివారం 19—5—56

రెండవ పంచవర్షప్రణాళిక 2

లక్ష్యాల మంచి చెడ్డలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలుగా ప్లానింగ్ కమిషన్ పేర్కొన్న వాటిలో జాతీయాదాయాన్ని పెంచడం మొదటిది.

మొదటి ప్రణాళిక పూర్తయ్యేనాటికి మనదేశ జాతీయాదాయం సంవత్సరానికి 10,800 కోట్ల రూపాయలు మాత్రమే. రెండవ ప్రణాళిక పూర్తయ్యేనాటికి జాతీయాదాయం 13,430 కోట్లకు పెరుగుతుందని ప్లానింగ్ కమిషన్ అంచనా వేసింది. అనగా ప్రస్తుతమున్న జాతీయాదాయం నూటికి 25 వంతులు మాత్రమే ఐదు సంవత్సరాలలో పెరుగుతుంది. మనిషికి 1కి సగటు ఆదాయం ప్రస్తుతం రు. 281/ లు వుంటే 1961 నాటికి రు 331/- లకు అనగా నూటికి 18 వంతులు పెరుగుతుంది.

సత్వర పరిశ్రమాభివృద్ధిని సాధించడం, ముఖ్యంగా కీలక పరిశ్రమలను, భారీ పరిశ్రమలను నిర్మించేందుకు దృష్టిని కేంద్రీకరించడం తమ ద్వితీయ లక్ష్యంగా ప్లానింగ్ కమిషన్ రిపోర్టు పేర్కొంది.

భారతదేశం పారిశ్రామికంగా వెనుకబడివుండటం వలన మన దేశ రక్షణకు అవసరమైన ఆయుధాలకోసం, మన పరిశ్రమలకు, రవాణాకు కావలసిన యంత్రాలకోసం మనం విదేశాలపై ఆధారపడవలసి వస్తుంది. అందుచేత ఉక్కు, ఇనుము, రాగి వగైరా లోహ పరిశ్రమలు, బొగ్గు గనులు, నూనె గనుల నిర్వహణ, ఆయుధోత్పత్తి, భారీ యంత్రాల వుత్పత్తి వగైరా కీలక పరిశ్రమలను మనదేశంలో నిర్మించుకున్నపుడే మన ఆర్థిక విధానం స్వతంత్రంగా పెరిగి దేటందుకు సంపూర్ణావకాశాలు లభించుతాయి

అందుచేత పై రెండు లక్ష్యాలు మన దేశాభివృద్ధికి అనుగుణ్యంగా వున్నాయనడంలో సందేహంలేదు. వాటిని జయప్రదంగా నెరవేర్చాలంటే ప్రజానీకంలో తగిన ఉత్సాహం కలిగించాల్సివుంది.

ఉద్యోగావకాశాలను ఎక్కువచేయడం మూడవ లక్ష్యంగా ప్లానింగ్ కమిషన్ పేర్కొంది.

ద్వితీయ ప్రణాళికా కాలంలో కొత్తగా సుమారు కోటి మందికి వృత్తి కలిగించడం సాధ్యపడుతుందని కమిషన్ రిపోర్టులో వివరించబడింది. ఐతే రాబోయే ఐదేళ్లలో సుమారు కోటిమంది యువకులు కొత్తగా కార్యరంగంలోకి వస్తారనీ, అందుచేత నిరుద్యోగ సమస్య ఏమాత్రం పరిష్కరించబడదనీ గుర్తించింది.

అంతేకాదు, ప్రస్తుతం మనజనాభాలో నూటికి 70 మంది వ్యవసాయంపైనగాని దానికి సంబంధించిన వృత్తులపైనగాని జీవించుతున్నారు. వీరిలో తగినంతమందిని పరిశ్రమలలో ఇముడ్చుకుంటేగాని వ్యవసాయంపై భారం తగ్గదు; మనది పారిశ్రామిక దేశం అనిపించుకోదు 1975-76 నాటికి, అనగా ఇరవై సంవత్సరాలకు వ్యవసాయంపై ఆధారపడే జనాభాను నూటికి 70 నుంచి 60 కి తగ్గించ గలుగుతామని ప్లానింగ్ కమిషన్ రిపోర్టు చెబుతోంది. అంటే నిరుద్యోగ సమస్యను తొలగించడానికిగాని, వ్యవసాయంపై భారాన్ని తగ్గించడానికిగాని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తగిన విధానాన్ని ప్లానింగ్ కమిషన్ రూపొందించ లేకపోయింది.

ఆదాయంలోనూ, ఆస్తిపాస్తులలోనూ ప్రజలలో వివిధ వర్గాలమధ్యవున్న విపరీత అసమానతలను తగ్గించేందుకు, ఆర్థికావకాశాలు మరింత న్యాయంగా అందరికీ లభించేటందుకు కృషి చేయడం తమ లక్ష్యంగా ప్లానింగ్ కమిషన్ రిపోర్టు పేర్కొంది.

కాని రిపోర్టు వివరాలను గమనించితే ఆచరణలో ప్లానింగ్ కమిషన్ తగిన కృషిచేయలేదనే చెప్పాలి. ఏమంటే కుటుంబాదాయాన్ని ఏడాదికి 20 వేలకు పరిమితం చేయాలనే న్యాయమైన సూచనలను ప్లానింగ్ కమిషన్ నిరాకరించింది. అంతేకాదు మునాయిదా ప్రణాళికలో భూస్వాముల కమతాలను (రు. 3600 ఆదాయం వచ్చే భూమికి) పరిమితం చేయాలని నిర్దుష్టంగా చేయబడిన సూచనను ఆఖరు నిమిషంలో విడనాడింది. అందుచేత నేటి సమాజంలోవున్న అసమానతలను తగ్గించడానికి కృషి ఈ ప్రణాళికలో చెప్పుకోతగినంత లేదనే చెప్పాలి.

దేశంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయడం తమ లక్ష్యంగా రిపోర్టు ఉపోద్ఘాతంలో ప్లానింగ్ కమిషన్ చెప్పుకుంది. ప్రధాని నెహ్రూ కూడ ఆ విషయాన్నే తమ ఉపన్యాసాలలో నొక్కి చెపుతూ వచ్చారు. కాని వివిధ పరిశ్రమల నిర్మాణానికి జరుగుతున్న ప్రయత్నాలను చూస్తే కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరుగుతోందని స్పష్టపడుతుంది.

ఉదాహరణకు అటు తెలంగాణాలోగాని, ఇటు ఆంధ్రరాష్ట్రంలోగాని మొదటి ప్రణాళికలో పరిశ్రమల స్థాపనకు చెప్పదగిన ప్రయత్నం జరుగలేదు. పైగా ప్రభుత్వం నిర్మించిన సిర్‌పూర్ పేపర్ మిల్లును బిహార్‌కు దఖలు పరచారు. రెండో ప్రణాళికలో సైతం ఇక్కడ పరిశ్రమాభివృద్ధికి తగు ప్రయత్నం జరుగుటలేదు. కొన్ని రోజులు ఎరువులఫ్యాక్టరీ ఆశపెట్టి చివరకు ఎగనాంపెట్టారు. ఎలక్ట్రిక్ యంత్రాల ఫ్యాక్టరీ హైద్రాబాద్‌లో నిర్మించుతామని ఆదీ ఎగరగొట్టారు. ఈ విధంగా ద్వితీయ ప్రణాళికలోకూడ విశాలాంధ్రలో చెప్పదగిన కొత్త పరిశ్రమను దేనిని నిర్మించేప్రయత్నం జరుగడంలేదు. కావలసినంత ఇనుము, బొగ్గు, మాంగనీస్, గ్రాఫైట్, బాక్సైట్, వజ్రాలు, మైకా వగైరా ఖనిజాలు ఆంధ్రదేశంలో దొరకుతున్నప్పటికి వాటిని సక్రమంగా వినియోగించే పరిశ్రమలు యింతవరకు లేవు. ముడిపదార్థాలు విదేశాలకు చౌకగా అమ్మివేయబడుతున్నాయి. ఐనప్పటికి రెండో ప్రణాళికలో విశాలాంధ్రలో పరిశ్రమాభివృద్ధికి కొంత ప్రయత్నమైనా లేకపోవడం సవ్యంకాదు.

ప్రజాస్వామ్యవాదులు, ఆంధ్ర ప్రజలంతా ఈ అన్యాయాన్ని తొలగించడానికి కృషిచేయాలి. విశాలాంధ్రలో దొరికే ఖనిజాలను, ముడిపదార్థాలను సక్రమంగా, లాభప్రదంగా వినియోగించే పరిశ్రమల నిర్మాణానికి పూనుకోవాలని ప్లానింగ్ కమిషన్‌పై ఒత్తిడి చేయాలి. పార్లమెంటు చర్చలో ఆంధ్రనుంచి తెలంగాణానుంచి ఎన్నుకోబడిన సభ్యులంతా ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తారని విశ్వసించుతున్నాం. ముక్కోటి తెలుగు ప్రజలకు న్యాయం జరుగుపట్లుగా శ్రద్ధ వహించుతారని ఆశించుతాము.

ఖాజీపేటలో సమ్మెచేస్తున్న వారిపై బాష్పవాయువు

బెల్లంపల్లి, ఖాజీపేట, డోర్నకల్లుల్లో నాల్గవరోజు కూడా సమ్మె కొనసాగింపు

హైద్రాబాద్, మే 17

ఖాజీపేట జంక్షన్‌లో సమ్మెచేస్తున్న ఫైర్‌మెన్ నడుస్తున్న రైలును ఇంజన్‌నుంచి ఊడదీయాలని ప్రయత్నించారని నెపంమోపి పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు.

సమ్మె చేస్తున్నవారు ఆ తర్వాత లోకోషెడ్‌మీదదాడిచేసి కుర్చీలూ, బల్లలూ కిటికీ అద్దాలూ ధ్వంసం చేశారని రైల్వే అధికారులు చెప్తున్నారు.

ఖాజీపేట, డోర్నకల్లు, బెల్లంపల్లి స్టేషన్లలో నాలుగు రోజులనుంచి 120 మంది ఫైర్‌మెన్ సమ్మె చేస్తున్నారు.

బి తరగతి ఫైర్‌మెన్ నేరుగా ఉద్యోగంలోకి తీసుకొనరాదనీ, మొదట ఫైర్‌మెన్‌గా పనిచేసిన సి తరగతి ఫైర్‌మెన్‌లకు ఆ పదవీ కాలంలో అదనపు అలవెన్సు ఇవ్వాలనీ వీరు కోరుతున్నారు.

ఈ తగాదాను పరిష్కరించడానికి సికింద్రాబాదు డివిజనల్ సూపరింటెండెంటూ కొందరు యూనియన్ నాయకులూ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

ఈ సమ్మె మూలంగా మధ్య మండల రైల్వేవారు ఖాజీపేట డోర్నకల్లులనుంచి బయలుదేరే రైళ్ళనూ, అక్కడికొచ్చే రైళ్ళనూ నిన్నటినుంచీ ఆపివేశారు. కాని రైళ్ల రాకపోకలు నేడు కొంచెం మెరుగుగా వున్నాయని అధికారులంటున్నారు. సికింద్రాబాదు వాడీరైళ్ళు మామూలుగానే నడుస్తున్నాయంటున్నారు. గ్రాండ్‌ట్రంక్ జనతా ఎక్స్‌ప్రెస్‌లు ఇంకా వాల్తేరుమీదుగానే నడుస్తున్నాయి. భూస్వాల్, మన్మాడ్, కాండ్‌ల మీదుగా నేరుగా పోయే బోగీలను సికింద్రాబాదుకు తీసివస్తున్నారు.

హైద్రాబాదు ఖాజీపేటల మధ్య రోజూ నడిచే 8 రైళ్ళకూ నేడు 5 రైళ్ళు నడిచాయి. రేపటివరకు ఖాజీపేటలకు మధ్య నడిచే ఆరు రైళ్లకు నాలుగు, ఖాజీపేట బల్లార్షాల మధ్య రెండూ నేడు నడిచాయి.

ఖాజీపేట జంక్షన్‌లో నేడు జరిగిన బాష్పవాయుప్రయోగ సంఘటనను గురించి రైల్వే అధికారులు ఇలా చెప్తున్నారు:

సమ్మెదారులు ఖాజీపేటలో రన్నింగుషెడ్‌ముందు చుట్టుముట్టి లోకోషెడ్‌కు పనివారు వెళ్లకుండా ఆటంకపరిచారు. అక్కడినుంచి రైళ్ళను కదలనీయకుండా నిరోధించారు.

అప్పుడక్కడున్న పికింద్రాబాదు డివిజన్ రైల్వే సూపరింటెండెంటూ, వరంగల్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు కార్మికులకు వచ్చచెప్పడానికి ప్రయత్నించారు. కాని సమ్మెదారులు లైజిన్‌ంజనును ఊడదీయడానికి ప్రయత్నించేసరికి పరిస్థితి చేయిదాటిపోయింది. వారిని చెదరగొట్టడంకోసం పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

బెల్లంపల్లిలో సమ్మెదారులు ఒక గూడ్సు బండిని కదలనీయలేదు.

ఈ సమ్మె మూలంగా సింగరేణినుంచి బొగ్గు రవాణాకు అవరోధం ఏర్పడింది. ఈ బొగ్గు మీదే ఆధారపడే పరిశ్రమలకు బొగ్గు కొరత ఏర్పడింది.

కొత్తగూడెంలో బొగ్గు నిండిన 500 వాగన్లు నిలిచిపోయాయి. నేటి ఉదయం కొత్తగూడేంనుంచి ఒక పాసింజరు రైలు వేకింది. కాని అందులో సరుకు రవాణాచేయడానికి వీలులేక లేకపోవడంవల్ల కూరగాయలూ పశువులూ పాపం రైతులకు మిగిలిపోయాయి.

ఖాజీపేటలో రనింగ్‌స్టాఫ్ లోకోషెడ్ సిబ్బంది సమావేశంలో డివిజనల్ సూపరింటెండెంట్ ప్రసంగించారు. పనివారి కోర్కెలను వివరించే మెమొరాండాన్ని కార్మికులాయనకు ఇచ్చారు.

వాటినిగురించి జాగ్రత్తగా ఆలోచించడానికీ, చేతనైనంత సహాయము చేయడానికీ ఆయన వాగ్దానంచేశారు.

సమ్మె చేస్తున్న పనివారితో మాట్లాడ్డానికి బొంబాయినుంచి చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు వరంగల్‌కు వచ్చారు.

లోకసభ వచ్చే సమావేశ తేదీలు

మార్చాలని మళ్ళా ఆలోచనలు

న్యూఢిల్లీ, మే 17

వచ్చే లోకసభ సమావేశ తేదీలను మార్చాలని మళ్ళీ అనుకొంటున్నారని లోక్‌సభవర్గాలద్వారా తెలుస్తోంది. సమావేశం జూలై మధ్యలో ఆరంభమైతే సముచితంగా వుండగలదని భావిస్తున్నారు.

ప్రధానమంత్రి విదేశ పర్యటన ముగించుకొని వచ్చిన తరువాత జూలై ఆఖరులో లోక్‌సభా సమావేశం ప్రారంభంకావాలని మొదట అనుకున్నారు. కాని ఆ తరువాతి జూలై 9, 10 తేదీల్లోనే సమావేశాన్ని ప్రారంభించి, ప్రధానమంత్రి లేకపోయినప్పటికీ రాష్ట్రాల బిల్లును పూర్తి చేయాలని అనుకొన్నారు. అనుకొన్నదానికంటే మరో మూడు రోజులముందే సమావేశాన్ని ప్రారంభించి పంచవర్ష ప్రణాళికను వివరంగా చర్చించాలని మళ్లా నిన్న అనుకొన్నారు. అంటే జూలై మొదటి వారంలోనే లోక్‌సభ సమావేశమవుతుందన్నమాట.

కాని మళ్ళీ నేడు ఆలోచనలు మారిపోయాయి. ప్రధానమంత్రి దేశంలో లేనప్పుడు రాష్ట్రాల బిల్లు, పంచవర్ష ప్రణాళిక లాంటి వివాదాస్పదమైన ముఖ్య సమస్యలను గురించి చర్చించడం వాంఛనీయం కాదని భావిస్తున్నారు. జూలై మధ్యలో సమావేశాన్ని ప్రారంభించి ఇతర బిల్లులు, తీర్మానాలు చర్చకు తీసుకోవాలనీ, ప్రధాన మంత్రి స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత రాష్ట్రాల బిల్లును, పంచవర్ష ప్రణాళికను చర్చకు తీసుకోవాలని వారంటున్నారు.

సింగపూర్ సమస్యపై ప్రధాని రాజీ ప్రతిపాదన వైఫల్యం

***

కొత్త సూచనకు ప్రతినిధివర్గంలో అధిక సంఖ్యాకుల విముఖత

లండన్, మే 17

సింగపూర్ స్వాతంత్ర్యసమస్యపై ఒడంబడిక సాధించడానికి మళ్ళీ జరిగిన ప్రయత్నం విఫలమైంది. ఇక ఉభయదేశాల ప్రతినిధుల సమావేశాన్ని మళ్ళీ ప్రారంభించే సమస్య లేదని సింగపూర్ ప్రధాని డేవిడ్ మార్షల్ విలేకరులకు చెప్పారు.

"సోమవారంనాడు సింగపూర్ వెడుతున్నాను. వెళ్ళగానే రాజీనామా ఇస్తాను"అని అన్నారు.

సింగపూర్ స్వాతంత్ర్య సంప్రదింపులు అంతరంగిక భిన్నాభిప్రాయాలపై అధికారం ఎవరికి వుండాలి అనే సమస్య మీద విఫలమైనాయి. బ్రిటన్ ఆ అధికారం తనకే వుండాలని పట్టుబట్టింది. దాని మీదట మార్షల్ ఒక రాజీ ప్రతిపాదన చేశారు. అత్యావసర పరిస్థితి సంభవించినప్పుడు బ్రిటన్ ఉత్తర్వులు జారీ చెయ్యవచ్చునని, అయితే వాటిని బ్రిటిష్ పార్లమెంటు ధృవపరచవలసి వుంటుందని ఆయన సూచించారు.

దీనిపై బ్రిటిష్ వలసశాఖ కార్యదర్శి లెన్నాక్స్‌బాయ్‌డుతో మార్షల్ మళ్ళీ సంప్రదింపులు జరిపారు. సింగపూర్ ప్రతినిధివర్గంలో సభ్యులందరూ ఎలా అభిప్రాయపడుతున్నారనే విషయం తెలిస్తే తప్ప తాని సూచనను పరిశీలించలేనని, బాయ్డు సమాధానం చెప్పారట.

ఈలోగా సింగపూర్ ప్రతినిధివర్గంలో ఒక సభ్యుడు లీ క్వాన్ యూ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, తమ వామపక్ష పీపుల్స్ ఏక్షన్ పార్టీ ఈ రాజీ సూచనను అంగీకరించజాలదన్నారు. "ఈ పిచ్చి వ్యవహారంలో మేము భాగస్వాములం కాము"అని అన్నారు.

ఇకపోతే బాయ్డుతో మార్షల్ జరిపిన సమావేశానికి హాజరుకాలేదు. సింగపూర్ లిబరల్ సోషలిస్టుపార్టీ ప్రతినిధులుకూడా కేరే పనివుందని చెప్పి తప్పించుకొన్నారు. దీనిఫలితంగా ప్రతినిధివర్గంలోని పదముగ్గురు సభ్యులలో ముగ్గురు మాత్రమే చర్చలకు హాజరైనారు.

దీనితో మార్షల్ రెచ్చిపోయి "పీపుల్స్ ఏక్షన్ పార్టీవారు రాజకీయ జూదం ఆడుతున్నారు. లిబరల్ సోషలిస్టులు నా రాజీనామా తర్వాత ప్రభుత్వం నిర్మించాలని ఉవ్విళ్లూరుతున్నారు. అందుచేత వారికి సమావేశం కొనసాగడం ఇష్టం లేదు" అని వ్యాఖ్యానించారు.

అఖిల భారత ఉర్దూ మహాసభ

న్యూఢిల్లీ, మే 17

హైద్రాబాదులో రేపటి నుంచి ప్రారంభం కానున్న అఖిల భారత ఉర్దూ మహాసభకు ప్రధాని నెహ్రూ ఒక సందేశం పంపించారు. ఒకభాషను పెంపొందించుకోనే మార్గం ఇతర భాషలతో తగు పోటీ పెట్టుకొనడం కాదనీ, ఆ భాషను ఆలోచనతో సరియైన సాధనం చేయడమే భాషాభివృద్ధికి ఉత్తమ మార్గమనీ ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

ఆయన పంపిన సందేశంలో ఇంకా ఇలా వుంది.

హైద్రాబాదులో జరుగుతున్న ఉర్దూ కవి రచయిత సమ్మేళనానికి నా అభినందనాలను అందిస్తున్నాను. ఉర్దూ భాషాభివృద్ధికి మన దేశంలో తగు ప్రోత్సాహం ఇవ్వవలసిందే. దీని జన్మస్థానం ఈ దేశమే.

లోగడ ఈ భాష హిందీకి పోటీగా వుందని కొందరు భావించడం దురదృష్టకరం. ఈ రెండింటి మధ్యా అనవసరంగా తగాదా వచ్చింది. భారతదేశంలో హిందీకికల స్థానాన్ని ఎవరూ శాసనాలకు. కాని మనం ఉర్దూతోసహా ఇతర భాషలనుకూడా పెంపొందించవలసి వుంది.

పాలకవర్గ పార్టీకి వ్యతిరేకంగా ప్రజాతంత్ర ప్రతిపక్షాల ఐక్యత

వచ్చే జనరల్ ఎన్నికల్లో కర్తవ్యంపై బెంగాల్ కమ్యూనిస్టుకమిటీ తీర్మానం

కలకత్తా, మే 17

వచ్చే జనరల్ ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రజాతంత్ర ప్రతిపక్షాలన్నీ ఐక్యమై పాలకవర్గపార్టీతో పోటీచేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టుపార్టీ పశ్చిమబెంగాల్ కమిటీ నేడొక విజ్ఞప్తి చేసింది.

ఇటీవలనే జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎన్నికలను గురించి చర్చలుజరిపి ఒకతీర్మానం చేశారు.

ఉమ్మడిగా అంగీకరించిన ఒక కనీస కార్యక్రమాన్ని ప్రాతిపదికగా చేసుకొని రాష్ట్రంలోని ప్రజాతంత్ర ప్రతిపక్షాలన్నీ ఏకమై వచ్చే జనరల్ ఎన్నికల్లో పాలకవర్గ పార్టీతో పోటీ చేయాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

బెంగాల్ - బీహార్‌ల విలీనీకరణ ప్రతిపాదనకు వ్యతిరేకంగానూ, భాషాప్రయుక్తంగా రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలనే కోర్కెనైనగూ జరిగిన పోరాటం సందర్భంలో రాష్ట్రంలో విశాలప్రాతి పదికపై ఇప్పటికే ప్రజల్లో ఐక్యత ఏర్పడిందనీ, ఆ ఐక్యతను బలపరచుకొని, సంరక్షించుకొని ఇంకా ముందుకు తీసుకొని పోవలసిన ఆవశ్యకత వలదని కమిటీ తన తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

నూతన కర్ణాటక రాష్ట్రానికి ఆస్తులు

బొంబాయి డిప్యూటీ స్పీకర్ డిమాండ్

హుబ్లీ, మే 17

బొంబాయి, మద్రాసు, హైద్రాబాద్‌లలో ప్రస్తుతమున్న ఉమ్మడి ఆస్తులలో నూతన కర్ణాటక రాష్ట్రానికి భాగం పంచిపెట్టాలని నిన్న ఇక్కడ బొంబాయి డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎస్. ఆర్. శాంతి నొక్కిచెప్తూ డిమాండ్ చేశారు.

రాష్ట్రాల కమిషన్ సిఫారుసులను, వాంఛూ కమిటీ సిఫారుసులను ప్రాతిపదికగా చేసుకొని భారత ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రానికి రావలసి భాగం వచ్చేటట్లు చేయాలని ఆయనన్నారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ యస్. ఆర్. శాంతి ఇంకా యిలా అన్నారు:

బొంబాయి రాష్ట్రంలోని కన్నడ ప్రాంతం ఇటీవలవరకూ ఆ రాష్ట్ర ప్రభుత్వంచేనిర్లక్ష్యం చేయబడటంవలన చాల వెనుకబడివుంది. ఇప్పుడా ప్రాంతం కర్ణాటక రాష్ట్రంలో చేరిపోవడంవలన దానిపై 80 కోట్ల ఆస్తి పడుతుంది. అలాగే మద్రాసు, హైద్రాబాద్ రాష్ట్రాల్లో కన్నడ ప్రాంతాలుకూడా సుమారు 60 కోట్ల ఆస్తితో కర్ణాటక రాష్ట్రంలో చేరతాయి. అందువలన కేంద్ర ప్రభుత్వం ఈ పరిస్థితినంతటినీ దృష్టిలోకి తీసుకొని ఆస్తులను, అప్పులను పంచిపెట్టాలని వుంటుంది.

మద్రాసు రాష్ట్రంలో రాజభాషగా తమిళం

ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం వాగ్దానం

కోయంబత్తూరు, మే 17

రాష్ట్రాల పునర్నిర్మాణం పూర్తి అయిన వెంటనే తమిళభాషను రాజభాషగా ప్రవేశపెట్టేందుకు తగిన చర్యలను ప్రభుత్వం తీసుకోగలదని మద్రాసు విద్యా, ఆర్థికశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రకటించారు.

తమిళ మహాకవి శ్రీ రామలింగ పిళ్ళను మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నామినేట్ చేసిన సందర్భంలో ఆయనను అభినందించేందుకు కోయంబత్తూరు జిల్లా యువజన కాంగ్రెసు ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యంపై ప్రకటన చేశారు.

తమిళాన్ని రాజభాషగా ప్రవేశపెట్టాలని ఆందోళనచేయడం అనవసరమని ఆయనన్నారు. అంతేగాక ఈఆందోళనలో తనకు అర్థమే కనిపించడం లేదన్నారు. ఎక్కువ భాషలను నేర్చుకొని వాటి సాహిత్య విలువలను గ్రహించడానికి ప్రతి ఒక్కరూ యత్నించాలని ఆయనన్నారు.

మన దేశంలో వున్న అన్ని భాషలను అభివృద్ధి చేయడం కేంద్ర ప్రభుత్వం తన లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం గుర్తించినదనీ, వివిధభాషల అభివృద్ధికి మార్గాలను సూచించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను అడిగిందనీ శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు

కేంద్ర ప్రభుత్వం సూచన మనుసరించి అప్పుడే మద్రాసు ప్రభుత్వం భాషాభివృద్ధికి ఒక కమిటీని కూడా నియమించినదన్నారు.

బీహార్ ప్రాంతం బెంగాల్‌కి బదిలీ

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపట్ల బీహార్ ప్రభుత్వ అసంతృప్తి

పాట్నా, మే 17

బీహార్ రాష్ట్రంలోని పురిలియా డివిజన్‌ను పశ్చిమబెంగాల్‌కు బదిలీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా సత్యాగ్రహం చేయాలని బీహార్ శాసనసభలోని జార్ఖండ్ పార్టీ సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై నిశ్చయించుకొన్నారు.

సమావేశానికి ప్రతిపక్ష నాయకుడైన శ్రీ యస్. కె. బాగే అధ్యక్షత వహించారు. పార్టీలోవున్న 28 మంది సభ్యులకూ 23 స్థానాలు హాజరయ్యారు.

జార్ఖండ్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. బోద్రా కూడా సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ బాగే పత్రికలవారితో మాట్లాడుతూ సత్యాగ్రహం మే 20 వ తేదీన ప్రారంభం కాగలదన్నారు. తమ యీ సత్యాగ్రహ నిర్ణయానికి తమ నాయకుడైన శ్రీ జయపాల్ సింగ్ (పార్లమెంటు సభ్యుడు) ఆమోదంగల వని కూడా ఆయన చెప్పారు.

వైనా రిపబ్లిక్‌ని ఈజిప్ట్ గుర్తించినందున కొమింటాంగ్ ఈజిప్ట్‌తో సత్సంబంధాలు తెంచివేసుకున్నట్లు ప్రకటించుకున్నది.

హిమాలయా పర్వతాలలోని మన్సాలా శిఖరాన్ని జపాన్ బృందం వారు ఆరోహించారు.

బీహార్‌లో జార్ఖండ్ పార్టీవారిసత్యాగ్రహం

బీహార్ ప్రాంతాన్ని బెంగాల్‌కు బదిలీచేస్తున్నందుకు నిరసనగా

పాట్నా, మే 16

బీహార్‌లోని పురిలియా డివిజన్‌ను పశ్చిమబెంగాల్‌కు బదిలీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా సత్యాగ్రహం చేయాలని బీహార్ శాసనసభలోని జార్ఖండ్ పార్టీ సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై నిశ్చయించుకొన్నారు.

సమావేశానికి ప్రతిపక్ష నాయకుడైన శ్రీ యస్. కె. బాగే అధ్యక్షత వహించారు. పార్టీలోవున్న 28 మంది సభ్యులకూ 23 స్థానాలు హాజరయ్యారు.

జార్ఖండ్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. బోద్రా కూడా సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ బాగే పత్రికలవారితో మాట్లాడుతూ సత్యాగ్రహం మే 20 వ తేదీన ప్రారంభం కాగలదన్నారు. తమ యీ సత్యాగ్రహ నిర్ణయానికి తమ నాయకుడైన శ్రీ జయపాల్ సింగ్ (పార్లమెంటు సభ్యుడు) ఆమోదంగల వని కూడా ఆయన చెప్పారు.

సారనాథ్‌లో బుద్ధ జయంతిసన్నాహాలు

సారనాథ్, మే 17

బుద్ధుని మహాపరి నిర్వాణజయంతి అయిన మే 24 వ తేదీనాడు సారనాథ్‌లో బుద్ధపూజలకూ, ప్రభాతఫేరీలకు ఏర్పాట్లు పూర్తిఅయ్యాయి. గౌతమబుద్ధుడు అయినకొన్నాళ్ళ మొట్టమొదటి ధర్మోపదేశం జరిపిన స్థలం ఇదే

ఈ జయంతి ఉత్సవాలకోసం అప్పుడే ఇక్కడికి బజారు వెలిసింది. ఒకటైలట్టేనమును నిర్మించారు.

లక్ష రూపాయల వ్యయంతో మ్యూజియాన్ని నిర్మించారు. 50 లేళ్ళను కొనితెచ్చి ఈ వనంలో విడిచిపెడతారు.

ఈ ఉత్సవాలను ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ ప్రారంభిస్తారు. సారనాథ్ మహాబోధి సంఘం కార్యదర్శి భిక్షు సంఘరత్న మూలగంధ కుటీ విహారంలో బుద్ధపూజ చేస్తారు. 25 వ తేదీన బహిరంగసభ జరుగుతుంది. ఈ సభలో రక్షణమంత్రి శ్రీ కైలాస్ నాథ్ కట్జూ ఉపన్యసిస్తారు.

నాగార్జునకొండ, తక్షశిలల నుంచి భిక్షు ధర్మపాల కొనితెచ్చిన బుద్ధ ధాతు కరండకాలను మూలగంధ కుటీ విహారంలో ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనం ఈ నెల 24-25 తేదీలలో మాత్రమే వుంటుంది.

బుద్ధజయంతికి లంకనుంచి చౌకటికెట్లు

న్యూఢిల్లీ, మే 17

బుద్ధ జయంతి సందర్భంలో భారతదేశంలోని యాత్రాస్థలాలను చూడ్డానికి వచ్చేవారికి లంకనుంచి తక్కువ రేట్లుగల రైలుటికెట్లు ఇవ్వవచ్చునని భారత రైల్వేశాఖవారు లంకకు తెలియపరిచారు. అలాంటివారు భారత భూభాగంలో ప్రయాణంచేసేందుకు అయిన ఖర్చును ఆ తర్వాత లంక రైల్వేవారు అప్పచెప్తారు.

బుద్ధుని జీవితంపై డాక్టర్ రాధాకృష్ణ రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, మే 18

"బుద్ధుని జీవితం, బోధనలు" అనే విషయంపై రేపు కనివారం రాత్రి 8.30 గంటలకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తారు.

ఈ ప్రసంగాన్ని అన్ని ప్రాంతీయ కేంద్రాలు రిలే చేస్తాయి.

గోలుకొండ కోటలో పిరంగిదొంగలు

హైద్రాబాద్, మే 16

గోలుకొండ కోటలోవున్న ఒక చరిత్ర ప్రసిద్ధమైన కంచు ఫిరంగిని దొంగిలించినందుకు పోలీసులు ఒక మోటీనైనిక మనేదానూ మరి నలుగురినీ అరెస్టు చేశారు.

వీరు నిన్నరాత్రి గోలుకొండ కోటలోచేరి కంచుఫిరంగిని ముక్కలుగా కోశారు. తర్వాత దాన్ని ఒక బండిలో ఎక్కించి దాపునవేచివున్న ఒక ఇన్డిక్ మనిషికి కొనిపోతూ వుండగా పోలీసులు అటకాయించి అరెస్టుచేశారు.

అరెస్టు అయినవారిలో లాలా గూడా రైల్వే వర్క్‌షాపు పనివాడొకడూ, ఆటవీశాఖ ఉద్యోగికొకడూ వున్నారు.

త్వరలోనే ప్రెస్ కౌన్సిల్ బిల్లు

న్యూఢిల్లీ, మే 17

ప్రెస్ కౌన్సిల్‌ను స్థాపించేందుకు అవసరమైన శాసనాన్ని తయారు చేస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజబహదూర్ తెలియజేశారు.

తెల్పులు

బుద్ధ జయంతి వ్యాపార సంస్థలకు శలవు

మహాశయా!

మే 28 వ తేదీన బుద్ధుని జయంతి రోజున భారత ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలకూ, బ్యాంకులకు శలవు దినంగా ప్రకటించింది. పవిత్రమైన బుద్ధ జయంతి రోజున యజమానులు, పారిశ్రామికులు తమ తమ సంస్థలకు శలవు దినంగా ప్రకటించి ప్రచారకులు చేయు బుద్ధుని ధర్మోపదేశములను కార్మికులు, సాధు సుమస్తానం చిమటకు వీలు కలుగ జేయాలని కోరుతున్నాను.

ఇట్లు,

మద్దుల వెంకటసత్యనారాయణ

కార్యదర్శి,

తెనాలి పట్టణ సుమస్తాల సంఘం.

మద్రాసుకు ఆచార్య వినోబా ఆగమనం

మద్రాసు, మే 17

కమిళనాడ్‌లో తాను 1600 మైళ్ళ పాదయాత్ర చేసే సందర్భంలో ఆచార్య వినోబాభావే నేడు మద్రాసు నగరం చేరుకొన్నారు. నగరం వెలుపల ఆయనకు వందలాది ప్రజలు స్వాగతం యివ్వడానికి ఏర్పాట్లు జరిగాయి. కాని ఆయన ఆ స్వాగత ఏర్పాట్లను త్రోసిపుచ్చి తన మకాం స్థలంగా నిర్ణయించుకున్న "యూనిటీ భవనం"కు త్వరితత్వరగా నడిచి వెళ్ళారు.

రైల్వే పనివారల సంఘం కార్యాలయమైన "యూనిటీ భవనం"లో ఆచార్య భావే మూడు రోజులపాటు వుంటారు.

ఆచార్య వినోబా నగరంలో మూడురోజులున్న తరువాత ఆదివారం ఉదయం కంజీవరం జయలుదేవ వెళ్ళి అక్కడ మే 27, 28, 29 తేదీలలో జరిగే అఖిలభారత సర్వోదయ సమ్మేళన సమావేశాల్లో పాల్గొంటారు.

32 సీట్లుగల బస్‌లో 100 ప్రయాణీకులు!

జిల్లా డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుకు ఫిర్యాదు

విజయవాడ, మే 17

నేడు విజయవాడ - నర్సాపురం లైనులో ఎ. డి. కె. 2149 నెంబరు బస్సు మచిలీపట్నానికు ఉదయం వచ్చి, దాదాపు 7 గంటలకు విజయవాడ వైపు బయల్దేరి వెళ్ళింది. 32 సీట్లు మాత్రమే ఉన్న ఈ బస్సు మార్గంమధ్య అనేకమంది ప్రయాణీకులను ఎక్కించుకొంది. ఒకానొక దశలో 100 మంది ప్రయాణీకులు కూడా క్రిక్కిరిసి వున్నారు. వీరిలో కొందరు గర్భిణీస్త్రీలు కూడా వున్నారు.

కూర్చోడానికి చోటులేక, నిలబడ జాముంటే నెత్తికి టోపు తగులుతూ, నానాఅవస్థలుపడ్డ యీ ప్రయాణీకులు విజయవాడ చేరుకొనేసరికి 10 గంటలయింది.

ఈ ఓవర్ లోడింగు కు బాధ్యులైనవారిపై చర్య తీసుకోవలసిందని జిల్లా పోలీసు సూపరింటెండెంటును కోరుతూ యీ క్రింది ప్రయాణీకులంతా మహజరుపై సంతకాలు చేశారు:

శ్రీయుతులు కంభంపాటి సత్యనారాయణ ('విశాలాంధ్ర' సంపాదకులు), పై. బలరామమూర్తి, కె. ఆంజనేయులు (ఎక్సైజు ఇన్‌స్పెక్టర్, నూజివీడు), దాసునరసింహారావు (విజయవాడ), కాజ వెంకటదుర్గాప్రసాదరావు (విస్సన్నపేట), కె. రంగారావు (విస్సన్నపేట), వి. సర్వేశ్వరరావు (నూజివీడు), ఎమ్. నాగేశ్వరరావు (విజయవాడ), కోనూరి రామకృష్ణారావు (గూడూరు), కొత్తగుళ్ళ వెంకటేశ్వరరావు (చెక్కపల్లి), కె. నాగభూషణం (విజయవాడ). మద్రాసునుండివచ్చిన ఒక తమిళ ముస్లిం వర్తకుడు కూడా సంతకం చేసినవారిలో ఒకరు.

అగ్నిప్రమాదం

కోవూరు, మే 16

గూడూరు తాలూకా కూడలి గ్రామంలో ఈ నెల 13 వ తేదీ పగలు అగ్నిప్రమాదం జరిగింది. 21 ఇండ్లు తగులబడ్డాయి. ఇందులో అత్యధిక భాగం చేపేతవారి ఇండ్లు. రు. 30 వేలకు పైగా ఆస్తినష్టం జరిగింది. పడాల ఆదినారాయణ అనువనికి ఒక్కటి కాలింది. శ్రీ అళం వాసుదేవయ్య గారు అధ్యక్షులుగా సహాయక కమిటీ ఏర్పడింది. వీరు బట్టలు, డబ్బు సేకరిస్తున్నారు.

పంచాయితీ ఎన్నికల ఫలితాలు

నర్సరావుపేట తాలూకాలో

నర్సరావుపేట, మే 16

గుంటూరుజిల్లా నర్సరావుపేట తాలూకాలోని ఈ క్రింది గ్రామ పంచాయితీబోర్డులకు ఎన్నికలు జరిగాయి. ఫలితాలు క్రింది విధంగా వున్నాయి.

చిలకలూరిపేట

చిలకలూరిపేట మేజరు పంచాయితీబోర్డుకు ఈ క్రింది అభ్యర్థులు ఎన్నికయారు.

శ్రీయుతులు: మైలవరపు సుందయ్య, మేకపోతుల ఓబయ్య, రావుమల్లు బాపయ్య, ఆలపాటి లక్ష్మయ్య, కొండపోయిన వెంకటసుబ్బయ్య, గొడ్డేటి వెంకట్రామయ్య, షేకు అబ్దుల్ రజాక్, షేకు ఇమాం సాహెబ్, బారా మస్తాను, అంబటి ఆంజనేయులు, అన్నంకి రామలింగం, కాసం హనుమయ్య, కొండెబోయిన వెంకటేశ్వర్లుగార్లు.

పైదచోలు

పైదచోలు పంచాయితీ బోర్డుకు ఈ క్రింది అభ్యర్థులు ఎన్నికయారు.

శ్రీయుతులు నంబూరు రామచంద్రయ్య, నలబోతు సుబ్బయ్య, కోలంశెట్టి రామలింగం, కనపర్తి రామచంద్రయ్య, గుంటి కోటయ్య, గుడిటి చంద్రమండ, పోపూరి కోటయ్యగార్లు.

వంకాయలపాడు

వంకాయలపాడు పంచాయితీ ఎన్నికల్లో ఈ క్రిందివారు అభ్యర్థులుగా ఎన్నికయారు.

శ్రీయుతులు షేకు నసీర్ సాహెబ్, షేకు గాలీబు సాహెబ్, బండారు వెంకటేశ్వర్లు, తంబుబూరి రత్తయ్య, పల్లపు వెంకట్రాయుడు, తెనాలి గోపయ్య, షేకు అల్లాబక్షు సాహెబుగార్లు.

రాకాని

రాకాని పంచాయితీ బోర్డుకు ఈ క్రింది అభ్యర్థులు ఎన్నికయారు.

శ్రీయుతులు పెరుమాళ్ళు వెంకయ్య, మాలపాటి వెంకయ్య, ఆరుకట్ల సుబ్బయ్య, దండా నాగయ్య, జక్కల కోటయ్య, పులుసు హనుమయ్యగార్లు.

మార్టూరు

మార్టూరు పంచాయితీకి ఈ క్రింది అభ్యర్థులు ఎన్నికయారు.

శ్రీయుతులు గుంటూరు గోవిందరావు, తూమాటి తిరుపతిరాజు, అట్లూరి మోహన్, ముల్లా మౌలాలి, షేక్ నూరు అహమ్మద్, కాకోలు పిచ్చయ్య, మార్టూరు సత్యనారాయణ, షేకు గాలీబుసాహెబ్‌గార్లు.

కోవూరు

కోవూరు పంచాయితీ బోర్డుకు ఈ క్రిందివారు ఎన్నికయారు.

శ్రీయుతులు బిరుదుల వెంకటేశ్వర్లు, గోలి రంగయ్య, కొండ్రముల్లు శ్రీరాములు, కోడి రెడ్డియ్య, నాయుడు రాఘవులు, కందుల పుల్లయ్య, బొప్పూడి విశ్వనాథం, మట్టాలి కృష్ణమూర్తిగార్లు.

పసుపర్రు

పసుపర్రు పంచాయితీకి ఈ క్రింది అభ్యర్థులు ఎన్నికయారు.

శ్రీయుతులు గడిపూడి అంతయ్య, చాందు సాహెబ్, సుభానీసాహెబ్, తన్నీరు వెంకట్రామయ్య, దేవినీడి లింగయ్య, పచ్చల సుబ్బయ్య, నూకతోటి లింగయ్య, కోట గూరోబుగార్లు.

చిరుమామిళ్ళ

చిరుమామిళ్ళ పంచాయితీ బోర్డుకు ఈ క్రింది సభ్యులు ఎన్నికయారు.

శ్రీయుతులు యామర్తి నాగయ్య, గాదె అప్పిరెడ్డి, గాదె వెంకటప్పారెడ్డి, పాములపాటి బసవయ్య, మాస్తి ఆదన్న, గాదెచిన వెంకయ్య, కొమ్మపాని వేమారెడ్డిగార్లు.

గణపవరం

గణపవరం పంచాయితీకి ఈక్రింది వారు సభ్యులుగా ఎన్నికయారు.

శ్రీయుతులు కాకా సుబ్బయ్య, కొండపోయిన నరసయ్య, బంపని వెంకటసుబ్బయ్య, పెనుముల చిన మాలయ్య, భేనుపుకొండ రాఘవరాజు, కెల్లంపల్లి భద్రాచలం, వలేటి నాగయ్య, తూబాటి హనుమంతరావుగార్లు.

జూలాది

జూలాది పంచాయితీబోర్డులో ఈ క్రింది అభ్యర్థులు ఎన్నికయారు.

శ్రీ యుతులు, నిమ్మల రాముడు, కందిమళ్ళ రాఘవయ్య, బొల్లినేని వెంకయ్య, పుల్లసూన బసవయ్య, గంటా వీరాస్వామి, పిల్లి లక్ష్మయ్య, పుల్లగూర మస్తానుగార్లు.

గన్నవరం

గన్నవరం పంచాయితీ బోర్డుకు ఈ క్రిందివారు అభ్యర్థులుగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు దేవరికి వెంకటసుబ్బారెడ్డి, సోమేపల్లి రత్తయ్య, గరగట్టు వెంకటేశ్వర్లు, పోపూరి మస్తాను, పఠాను ఖాశింఖాను, చెరుకూరి వెంకటసుబ్బయ్య, మద్దుమాల సుబ్బారావుగార్లు.

కొమ్మాలపాడు

కొమ్మాలపాడు పంచాయితీ బోర్డుకు ఈ క్రింది అభ్యర్థులు ఎన్నికయారు.

శ్రీయుతులు బత్తినేని కోటయ్య, చెన్నపల్లి పెద మీరాసాహెబ్, పిట్టామళ్ళ చిన కాసిం, కాలేపాగారి భాదరు, ముక్కెన లింగయ్య, గుండి పెద పాపయ్య, తేళ్ళ పోతురాజు, మంద కోటయ్యగార్లు.

రాజ్యాంగచట్ట సవరణ బిల్లు

నెల్లూరు కమిటీకి పంపడానికి రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 16

రాజ్యాంగ చట్టం (పదవ సవరణ) బిల్లును పార్లమెంటు ఉభయ సభల పరిశీలన కమిటీకి పంపాలన్న లోక్‌సభ సూచనను నేడు రాజ్యసభకూడా ఆమోదించింది.

అంతర రాష్ట్రీయ పన్నులవిధింపు అధికారాన్ని ఈ బిల్లుద్వారా కేంద్ర ప్రభుత్వ హస్తగతం చేస్తుంది.

అమ్మకం పన్నును కూడా కేంద్రాధికారాలక్రిందకు తీసుకరావాలని ఒక సభ్యుడు చేసిన సూచనకు శ్రీ సాజబాలు చెబుతూ రాష్ట్రప్రభుత్వాలు అంగుళాన్నకేంద్రీకరించ వస్తాయి.

అమ్మకం పన్నుపలన ఆదాయాలు వస్తున్నంగున రాష్ట్రప్రభుత్వాలు పన్నుల విచారణ సంఘానియామకానికి ముందే ఇందుకు ప్రతికూలత వెల్లడించాయని ఆయన అన్నారు.

ఈ బిల్లువలన సంక్రమించే అధికారాలను ప్రజాసామాన్యం యొక్క ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రయోగించరాదని శ్రీ భూపేష్‌గుప్త చేసిన సూచనకు శ్రీ సాజబాబు చెబుతూ పేదలు, ధనికులు అనేవివక్షతలేకుండా విధిమయదారు లందరిమీదా ఇది పడుతుందని అన్నారు.

దక్షిణాఫ్రికాలో జాతి విద్వేషం

నెల్లూరి ఆధిపత్యానికి అడుసరసుట

కలకత్తా, మే 16

"జాతివిద్వేషం దక్షిణాఫ్రికాకు శరణ్యం. ఈ దేశంలో యూరపియన్లు కోర్కెలు సానసాగాలంటే నల్లవారిని, తెల్లవారిని కలపడం సాధ్యంకాదు. అందువల్ల జాతివిద్వేషం ఏర్పడుతుంది. ఆఫ్రికా దక్షిణాఫ్రికాపై నల్లవారి ఆధిపత్యం ఏర్పడుతుంది" అని దక్షిణాఫ్రికా దేశ వ్యవహారాల మంత్రి వెర్వోర్డ్ నేడు పార్లమెంటులో పేర్కొన్నారు.

ఆఫ్రికన్లకు ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన బిల్లుపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెబుతూ, పై విధంగా అన్నారు.

'పాన్‌షాపు' తెరచిన సందర్భంలో విరాళం

అనకాపల్లి, మే 16

అనకాపల్లి 'ఆరోగ్య పాన్‌షాపు' తెరచిన సందర్భంలో సోవియటమాని శ్రీ శంకరంగారు కమ్యూనిస్టుపార్టీకి రు. 8 లు, హోటల్ వర్కర్సుయూనియన్‌కు రు. 2 లు విరాళమిచ్చారు.

సమాజ వికాసానికి ప్రతిబంధకమైన వరకట్నాలు నిషేధించాలి

11వ కృష్ణాజిల్లా మహిళా మహాసభలో ప్రసంగాలు, తీర్మానాలు

నెమలూరు, మే 16

"బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీలుకూడ తమ బిడ్డల్ని చంకన ఎత్తుకొని సముచిత పాత్ర నిర్వర్తించారు. ఐనా స్వతంత్రం వచ్చిన తర్వాత స్త్రీలు అనేక అసౌకర్యాలకు, అసమానత్వాలకు, అన్యాయాలకు గురిఅవుతూనే వున్నారు. వీటిని ఎదుర్కొనాలంటే మన పోరాటపు ప్రయాణంలో మజిలీ ఉండకూడదు. అన్ని తరగతుల స్త్రీలను సమీకరించి సమాజాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుండాలి" అని నేడు ఇక్కడ జరిగిన 11 వ కృష్ణాజిల్లా మహిళాసభ ప్రారంభిస్తూ అఖిలభారత మహిళాసమాఖ్య నాయకురాలు, పార్లమెంటు సభ్యురాలైన శ్రీమతి రేణూ చక్రవర్తి గారన్నారు.

11 వ కృష్ణాజిల్లా మహిళా మహాసభ 13, 14 తేదీల్లో విజయవాడతాలూకా నెమలూరులో జరిగింది. మహాసభకు వివిధ తాలూకాలనుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

సూజీవీడు సమాజ వికాసకేంద్రం అగ్రనాయకు శ్రీమతి వై. సరోజమ్మ గారు వస్తు, చిత్ర ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రసిద్ధ శాస్త్రజ్ఞురాలు "జాలియస్ క్యూరీ" పేరిట సభార్థులకి ద్వారం ఏర్పాటు చేశారు.

వస్తు ప్రదర్శనాన్ని సమాజ వికాసకేంద్రంవారు, చిత్ర ప్రదర్శనాన్ని మహిళా సంఘంవారు ఏర్పాటుచేశారు. చుట్టుప్రక్కల గ్రామాలనుండి చాలమంది స్త్రీలు మంచి కట్టుపని, అల్లికా కలిగిన గలీబులు, డోర్ కర్టన్లు వగైరా పంపించారు.

ఉప్పలూరు గ్రామ బాలికలు పనికిరాని గుడ్డ పేలికలతో తయారు చేసిన చేతి సంచికి ప్రథమ బహుమానము, కొత్తపల్లి లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌వారు కొత్త డిజైన్‌తో అందంగా తయారుచేసిన గౌనుకు ద్వితీయ బహుమానము యిచ్చారు. సుమారు 2 వేలమంది స్త్రీలు ప్రదర్శనాన్ని తిలకించారు.

డాక్టర్ జె. వి. లక్ష్మి

బహిరంగసభకు స్త్రీలతో బాటు పురుషులుకూడా ఇంత పెద్ద సంఖ్యలో రావడంబట్టి మనం జరిపే పోరాటంలో పురుషుల అండ ఎంతగా ఉన్నదో స్పష్టంగా కనుపడుతూంది. నాల్గు గోడల మధ్య వంటచేసి పెట్టే యంత్రాలుగానే స్త్రీలు ఉండాలని ఒకప్పుడు పురుషులు అభిప్రాయపడేవారు. కాని ఈనాడు అలాలేదు. తన కున్న ఏకాస్త కొండ్రతోనో, లేక తాను చేస్తున్న ఉద్యోగంతోనో ఒక్కో పురుషుడే కుటుంబాన్ని నెట్టుకొంటుంటే ప్రతికించడం కష్టం. మన మీద పన్నులు ఇతర భారాలు ఎక్కువ అయాయి. అందువల్ల మనం నూతన విధానంతో ఆలోచించాలి. స్త్రీలు కూడా ముందుకు వచ్చి తమకు చేతనైన పనిచేసి ఎంతోకొంత సంపాదించాలి.

"గత పురాణాలు, మతగ్రంథాలు త్రిప్పిచూస్తే, పూర్వం స్త్రీకి కూడా సమాన హక్కులున్నవని రుజువవుతుంది. మన దేశం పరాయివాళ్ళ క్రిందకు పోయినప్పటినుండి స్త్రీల హక్కులు అపహరించబడ్డాయి.

"మన దేశం స్వాతంత్ర్యం పొందింది. దానితోబాటు స్త్రీల హక్కులు నిలబెట్టడానికి ముందుకు రావలిసివుంటుంది. కేంద్ర మహాసభకు ప్రతినిధులుగా పరీక్షకు బయలుదేరిన మన బిడ్డలు ఫీజులు కట్టలేక పోతున్నారు. ప్రభుత్వం "మా కంటా అక్కడ సమానంగా అందరికీ" చదువుకోవడం నేర్పుతామన్నారు. మరి మన కర్తవ్యాన్ని నిర్వర్తించకుంటా విఫలులమైతే అగ్రవర్ణాలవారు మనల్ని నిలదీయరూ? కాబట్టి సమాజాభ్యున్నతికోసం దీక్షవహించి కృషి చేయండి" అంటూ శ్రీమతి రేణూ తమ ఉపన్యాసం ముగించారు.

డాక్టర్ లక్ష్మి అధ్యక్షోపన్యాసం

సభకు అధ్యక్షత వహించిన డాక్టరు జె. వి. లక్ష్మిగారు ఉపన్యసిస్తూ "స్త్రీల హక్కులకొరకు పోరాడటమనేది కొంచెం పాశ్చాత్య రాజ్యాలలో ప్రారంభమై క్రమంగా మన దేశాన్నికూడా వ్యాపించిందన్నారు. సంఘ సంస్కర్తలైన శ్రీ వీరేశలింగం మొదలైనవారు ఆదిలో మహిళల ఉద్యమానికి ఎంతో సేవ చేశారనీ, తిరుగబడిన పోరాటాల ఫలితంగానే స్త్రీలకుకూడ ఓటింగ్ హక్కు లభించిందనీ తెలియజేశారు.

ఆతర్వాత మహిళా ఉద్యమాన్ని గురించి మాట్లాడుతూ అఖిలభారత మహిళాసంఘం మధ్యతరగతివారిని ఆకర్షించగల్గిందేగాని; వ్యవసాయ కార్మిక స్త్రీలను ఆకర్షించలేక పోయిందన్నారు.

50 మంది స్త్రీలు పనిచేస్తున్న ప్రతి ఫ్యాక్టరీలోనూ ప్రసూతి సౌకర్యాలుండాలని చట్టంఉన్నది. కాని ఆంధ్రదేశంలో ఎక్కడైనా ఇలాంటి సౌకర్యం ఉన్నదా అని ప్రశ్నించారు.

కార్మికులు, పేదలూ నివసించే ఇళ్ళ విషయం మరీ ఘోరంగా ఉంది. గాలీ - వెల్తురూ లేని ఆ ఇళ్లలోనే ప్రసవించడంవల్ల తల్లి, బిడ్డల ఆరోగ్యానికి చాల ప్రమాదం వాటిల్లుతోంది. అంచేత ప్రసూతి సౌకర్యాలను సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలన్నారు.

తీర్మానాలు

తర్వాత మొత్తం 15 తీర్మానాలను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తొలుత ఫ్రాన్సులో ప్రముఖ శాస్త్రవేత్త రేడియో ధార్మికశక్తిని పరిశోధించుటలో ప్రపంచ ఖ్యాతినందిన శ్రీమతి మాడ్రి జ్యాలియట్ క్యూరీ, మాతృదేవిగా తన బిడ్డకు ఉరిశిక్షను రద్దుచేయమని కోరినా పెడచెవిని పెట్టి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నిరంకుశంగా ఉరితీసిన మైకేల్ కాథ్వాస్‌లకూ శ్రీమతి విమలకూ గోవా సత్యాగ్రహంలో అసువులు బాసిన యోధులకూ జోహార్లు అర్పించారు.

వితంతు వివాహాల్ని ప్రోత్సాహించాలనీ, సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నపరచి శాశ్వతశాంతి నెలకొల్పుటకు దేశప్రజలంతా విశ్వ మవాలనీ, వారసత్వబిల్లుకురీతి సెక్షన్‌ను మార్పుచేస్తూచేసిన సవరణను నిరసిస్తూ, కట్నాల నిషేధపు బిల్లును చట్టంగా చేయాలనీ, స్త్రీ విద్య, విజ్ఞానానికి పూనుకోవాలనీ, కుల మత విభేదాలను రూపుమాపేందుకు వర్ణాంతర మతాంతర వివాహాలను ప్రోత్సహించాలనీ, బాల్యవివాహాలను అరికట్టాలనీ, శాస్త్రీయ ప్రసూతి పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాన్ని చేపట్టాలనీ, ధరలు పెరగకుండా అనుపులో స్టాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ వివిధ తీర్మానాలు చేశారు.

నూతన కార్యవర్గం

అనంతరం ఈక్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీమతి ద్రోణవల్లి అనసూయమ్మ, ఉపాధ్యక్షురాలు: శ్రీమతి వేమూలపల్లి పూర్ణావతి, కార్యదర్శిని: శ్రీమతి నాగిళ్ళ రాజేశ్వరమ్మ, సహాయకార్యదర్శిని: శ్రీమతి జోస్యభట్ల సుబ్బమ్మ, కోశాధికారిని: శ్రీమతి మైనేని బసాప్రదగారలు.

శ్రీమతులు, నాగిళ్ళ శకుంతల, గోగినేని శకుంతల, తుంచవ మల్లికాంబ, కొసరాజు సుజ్ఞానం, పాటిబండ్ల అన్నపూర్ణమ్మ, ముప్పా రామరాజ్యం, కాట్రగడ్డ దమయంతి, నడ్డి సీతామహాలక్ష్మమ్మ, గాదిరెడ్డి సత్యావతి, చలసాని రాజకుమారి, నుంకిరి దమయంతి గారలు సభ్యురాలుగా ఎన్నికయారు.

బోస్టల్ బాసు కమిటీ ఎన్నికలు

మాచవరం, మే 15

పరవంగలపల్లి డోర్నకల్లు పంచాయితీ బోర్డును బోసు మున్సిపాలిటీగా మార్చి ప్రభుత్వం ఈ క్రిందివిధంగా ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించనున్నది.

నేడు

తేరుబడి

లేకుండా

వున్నాను...

నేను బలంగా వున్నాను! పాపాయి ముద్దులొలకే పాలి బంగారమైన ఆరోగ్యమును దీనిచ్చింది. ఇన్‌ఫాంటోజన్ పాపాయి చొక్కా జీర్ణకోశమును, ఆరోగ్యంగా కలిగి పాలుపట్టుటకు సులభమగునట్లుచేసి, సులభ విసర్జనమును, కలుగజేస్తుంది. పాపాయి పెరుగుదలకు కలిగిన దోషం వలన త్వరితముగా పోతాయి. ఇన్‌ఫాంటోజన్ ఎముకల, రక్తోత్పత్తియందు ప్రకాశం యుగుకు చేయుచున్నది. దాని యొక్క పూర్తి మరియు మరపిలేనివి, మన్నిక సంతృప్తికరంగా ఉండి దాని ప్రయోగమువల్ల పాపాయికి కలుగుచున్నవి. ఈ పాపాయి బట్టలూ ఇండియన్‌కాకై — ఇన్‌ఫాంటోజన్ అమ్మండి.

ఉచితము ఈ కంపెనీవారి సూచించిన విధముగా ఈ పాపాయికరమని పత్రికను వ్రాసి అడగండి. అది మీకు తెలిసి కర్త రాయబడును.

INFANTOSE

హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, హైదరాబాద్-(ఆంధ్ర)

రేడియో

మే 20 ఆదివారం

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:

6-50 స్వాగతము;
6.55 ప్రసారవిశేషాలు;
7-0 తెలుగున వార్తలు;
7-15 ఉదయసంగీతం;
7-30 హిందీ రికార్డులు;
8-0 ఆంగ్లమున వార్తలు
8-15 వాద్యసంగీతం;
8-30 సంస్కృత కార్యక్రమం;
10-0 సంగీతకార్యక్రమం
1-0 మద్రాసువలె;
1-30 గీతావళి;
1-40 హిందీలోవార్తలు
1-50 తెలుగున వార్తలు
2-0 మద్రాసు వలె;
2-15 ఆటవిడుపు;
5-30 సంకీర్తనం;
6-0 స్థానిక ప్రకటనలు;
6-5 ప్రాంతీయవార్తలు;
6-15 హరికథా;
7-0 తెలుగున వార్తలు;
7-15 హరికథా 2 భా॥
7-30 గీతావళి:
కె. టి. ఆచార్యులు;
7-45 ఉభయ కవులలోపరి
8-0 సంకీర్తనం;
8-30 ఆంగ్లప్రసంగం:
8-50 వాద్యసంగీతము;
9-0 ఆంగ్లమున వార్తలు
9-15 గీతావళి:
9-30 రసమయి;
9-45 కల్పలత;
10-0 సమాప్తి.

మద్రాసు బి. (211.5 మీటర్లలో) ఉదయం:

6-50 స్వాగతం;
7-0 తెలుగున వార్తలు;
7-15 ఉదయసంగీతం;
7-30 పాపామలర్ (త)
8-0 ఆంగ్లమున వార్తలు;
8-15 నాటిక (మలయా)
8-30 దీపవంశ, మహావంశ (బౌద్ధ మహాకావ్యముల నుండి)
8-45 సిద్ధార్థ - నాటిక
10-0 సంగీతకార్యక్రమం
1-0 వాద్యగోష్ఠి
1-30 ఆంగ్లమున వార్తలు
1-40 గీతమాలిక;
1-50 తెలుగున వార్తలు
2-0 వేణువు;
2-15 ఆటవిడుపు;
5-50 స్థానిక ప్రకటనలు;
6-0 ఆంగ్లమున వార్తలు
6-5 ప్రాంతీయవార్తలు
6-15 హరికథ;
7-0 తెలుగున వార్తలు;
7-30 శ్రోతలపరిచయం;
8-30 ఆంగ్ల ప్రసంగం;
8-50 విశాఖసంగీతం;
9-0 ఆంగ్లమున వార్తలు;
9-15 యు. యస్. ఓ.
9-30 ప్రసంగం;
9-45 సమాప్తి.

హైద్రాబాద్: (411.8 మీటర్లలో) ఉదయం:

6-45 బౌద్ధ సారస్వత ధ్యానులు: సారస్వత పఠనము;
7-0 తెలుగున వార్తలు;
7-15 సంగీతపాఠం;
7-45 కన్నడ వార్తలు;
8-0 ఆంగ్లమున వార్తలు;
8-15 హిందీలో వార్తలు
9-15 బాలవినోదం;
10-0 సంగీతకార్యక్రమం
11-30 వినోద కార్యక్ర॥
12-30 ఝుంజిరీయాం;
12-50 మరాటీ వార్తలు
1-0 ఖయాల్;
1-30 ఫిల్మ్‌గీతాలు;
1-50 తెలుగున వార్తలు
5-30 ఖయాల్ ముల్తాని;
5-45 గీత్, భజన్;
6-0 మ. కార్యక్రమం;
6-30 గీత్ లహరా;
6-40 స్థానిక ప్రకటనలు
6-45 గీతావళి;
7-0 తెలుగున వార్తలు;
7-15 బుద్ధజన్మము:
7-45 గీత్, భజన్;
8-0 ప్రసంగం;
8-15 సంకీర్తనం;
8-30 ఆంగ్లప్రసంగం;
9-0 ఆంగ్లమున వార్తలు;
9-15 ఉర్దూలో వార్తలు
9-30 ప్రసంగం;
9-45 సంకీర్తనం;
10-30 సమాప్తి.

హాంకాంగ్‌లో దిచ్చినావ తనిఖీ

చైనాఅధికారుల హెచ్చరిక ననుసరించి ఇంకా సాగుతూంది

హాంకాంగ్, మే 16

హాంకాంగ్ పోలీసులు 'జిలువా' అనే హాలెండ్‌నౌకను తనిఖీచేయడం నేడుకూడా కొనసాగింది.

ఇండోనేషియా రాజధాని జకార్తాలో ప్రారంభంకానున్న ఆసియా-ఆఫ్రికా విద్యార్థుల మహాసభకు చైనా విద్యార్థి ప్రతినిధివర్గం ఈ నౌకలో నేడు బయలుదేరవలసింది.

కాని, చైనా విద్యార్థులకు ప్రమాదం కలిగించేందుకు ఈ నౌకలో విధ్వంసకు ఏర్పాట్లు చేయడానికి హాంకాంగులోని కొందరు ప్రయత్నిస్తున్నట్లు తమకు తెలియవచ్చిందని చైనా ప్రభుత్వాధికారులు హాంకాంగు బ్రిటిష్ అధికారులకు నిన్న తెలిపారు. హాంకాంగు పోలీసులు వెంటనే నౌకను శోధించడం ప్రారంభించారు.

నౌకలో రహస్యంగా ప్రాంతాన్ని కూడా వదిలిపెట్టకుండా గాలించి నిశ్చయించుకున్నామనీ, ఇందుకు కొద్దిరోజులు పట్టవచ్చుననీ, మరేమీ ప్రమాదంలేదని నిర్ధారణ అయినతరువాతనే నౌక బయలు దేరుతుందనీ నౌకా కంపెనీవారూ, పోలీసు అధికారులూ తెలిపారు.

చైనా విద్యార్థి ప్రతినిధి వర్గం 25 మంది నిన్ననే కాంటన్ నుండి హాంకాంగ్ చేరుకున్నారు. వెంటనే పోలీసు కాపలాలో వారిని ఒక లాంచిలోకి చేర్చారు. అయితే వారిని గాని, మరే ప్రయాణీకులను గాని 'జిలువా' నౌకలో ఉంచనిస్తాము అని తెలిపారు.

చైనా అధికారులు ముందుగా హెచ్చరించినా ఖాతరు చేయలేదన్న అసహనానికు తామిస్సాం పాలుగా వలసుకోలేదని హాంకాంగ్ అధికారులంటున్నారు.

లండన్ బాండుంగ్ మహాసభ సందర్భంలో చైనా ప్రతినిధివర్గంలోని సోలిజిస్టుతో హాంకాంగ్ నుండి బయలుదేరిన భారతవిమానం "కాశ్మీర్ ప్రిన్సెస్"ని దారిలో కూలగొట్టడానికి టైమ్‌బాంబుని అమర్చడం హాంకాంగ్‌లోనే జరిగిన విషయం పాఠకులకు తెలిసినదే. అటువంటి విధ్వంసకు ప్రయత్నం జరుగుతుందని నాకు తెలియవచ్చిందని అప్పుడు కూడా చైనా అధికారులు హాంకాంగ్ అధికారులకు ముందుగానే తెలిపారు. అయినా హాంకాంగ్ అధికారులు తగిన తనిఖీ చేయక పోవడంవల్ల 'కాశ్మీర్ ప్రిన్సెస్' దారిలో కూలి పోవడమూ, చైనా ప్రతినిధివర్గంవారూ, భారతీయ విమానంలోని సిబ్బందీ చాలమంది చనిపోవడమూ జరిగింది.

ఈ నెల 22 వ తేదీని సీట్లు లిస్టులకు ఆక్షేపణలు తెలిపే తుది గడువుగా ఏర్పాటు చేసింది. నామినేషన్లు వాపసు చేసేందుకు జూన్ 20 వ తేదీని నిర్ణయించింది.

ఈ బోనస్ కమిటీకి ఇంకా 8 నియోజకవర్గాలు, 10 స్థానాలు ఉంటాయి.

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీగా పోటీ కూడదనికాంగ్రెస్‌నిర్ణయం

ప్రత్యేకపరిస్థితుల్లోమాత్రమే మినహాయింపు

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మే 17

వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీగాని, వ్యక్తిగతంగా పోటీచేసే కాంగ్రెసు వ్యక్తులుగాని, ఏ ఇతర పార్టీలతోనూ, సంస్థలతోనూ పొత్తులకలపకూడదనీ, చివరకు రాజకీయాలు ప్రధానం కానటువంటి పౌరసంఘటనలు లాంటి వాటితోకూడా కలవకూడదనీ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ నేడు నిర్ణయించింది. ఈ ఎన్నికల్లో, ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప కాంగ్రెసుపార్టీగా పోటీచేయరాదనికూడా తీర్మానించింది.

రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీగా పోటీచేయాలా, కూడదా అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీ నేడిక్కడ సమావేశమయి చర్చించింది.

ఈ మునిసిపల్ ఎన్నికల్లో పార్టీగా కాంగ్రెసు పోటీచేయకూడదని కమిటీ తీర్మానించింది.

ఆ తీర్మానంలో ఇంకా ఈ నిగువ విషయాలున్నాయి :

స్థానిక కాంగ్రెసు కమిటీలుగాని, కాంగ్రెసు ముఖ్యులుగాని తమ ప్రాంతాల ప్రత్యేకపరిస్థితుల దృష్ట్యా కాంగ్రెసు పార్టీగా పోటీచేయడం అవసరమని భావించినట్లయితే ఆ విషయమై నిర్ణయం చేయగల అధికారాన్ని రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షు, కార్యదర్శులకు ఇచ్చారు.

అటువంటి ప్రదేశాల్లో కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించేందుకు ఆడ్‌హాక్ కమిటీలను ఏర్పరచే అధికారం కూడా వారికిచ్చారు.

ఈ విధంగా కాంగ్రెసు పార్టీగా పోటీచేయవలసిన మునిసిపాలిటీలు మినహా, ఇతరచోట్ల కాంగ్రెసు వాదులు వ్యక్తిగతంగా మాత్రమే పోటీచేయవచ్చు.

అయితే పార్టీగా పోటీచేసేచోట్లగాని, వ్యక్తులుగా పోటీచేసేచోట్లుగాని, ఏ ఇతర రాజకీయ పార్టీలతోనూ, రాజకీయ స్వభావం గల ఏలాంటి సంస్థలతోనూ చేరకూడదు. ఆ పార్టీలతోగాని, సంస్థలతోగాని ఏలాంటి ఒడంబడికలూ కూడదు.

ఇదీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీతీర్మానం.

తరువాత కమిటీ ముఖ్యులు పత్రికా విలేఖరులతో మాట్లాడినప్పుడు, ఏ పార్టీతోనూ చేరకూడదు అంటే ప్రజాపార్టీతోకూడానా అని విలేఖరులు ప్రశ్నించారు. ఆ పార్టీలో కూడా చేరడానికి వీల్లేదని కమిటీ కార్యదర్శి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పిడతల రంగారెడ్డిగార్లు చెప్పారు.

పౌర సంఘటనల్లాంటి పౌర సంస్థలతో కాంగ్రెసు వ్యక్తులుగాని, పార్టీగాని ఎన్నికల ఒడంబడికలు చేసుకొనవచ్చునా అని విలేఖరులు అడిగారు.

అటువంటి వాటితోనూ పొత్తు పనికిరాదని జవాబుచెప్పారు.

ఆ సంస్థలు రాజకీయ సంస్థలు కావుగదా అని ప్రశ్నించగా, వాటిల్లోకూడా రాజకీయ వ్యక్తులు ఉంటారు కాబట్టి వాటితోనూ ఎన్నికల ఒడంబడికలు పనికిరావన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ పార్లమెంటు, శాసన సభల విషయంలో రాజకీయాలే ప్రాధాన్యత వహిస్తాయి కాబట్టి, వాటి ఎన్నికలు పార్టీల ప్రాతిపదిక మీద జరుగుతాయనీ, మునిసిపాలిటీల విషయం అలాంటిది కాదనీ అన్నారు. మునిసిపాలిటీల్లో రాజకీయాలు కాకుండా, స్థానిక సమస్యలూ, స్థానిక పరిస్థితులూ ప్రాధాన్యత వహిస్తాయి కాబట్టి వాటి ఎన్నికల్లో పార్టీల ప్రాతిపదిక కూడదనీ, వ్యక్తులుగానే పోటీచేయాలనీ అన్నారు.

పాశ్చాత్యదేశాల్లో పార్టీల ప్రాతిపదికపైనే మునిసిపల్ ఎన్నికల్లో పోటీ జరుగుతూండికదా అని చెప్పగా అక్కడి పరిస్థితులే వేరన్నారు. అక్కడ పారిశ్రామిక పట్టణాలే ప్రధానమనీ, అందువల్ల అలా జరుగుతూన్నదనీ అన్నారు.

అసలు విషయం

కాని, పార్టీగాపోటీ నేయకూడదని రాష్ట్ర కాంగ్రెసు నిర్ణయించడానికి అసలు కారణం వేరొకటని రూఢిగా తెలుస్తూంది. మునిసిపల్ కౌన్సిలర్ స్థానాలకోసం ఎగబడే వారు అసంఖ్యాకం. ఇటువంటి పరిస్థితిలో కాంగ్రెసుపార్టి టిక్కెటు దొరకని వారు కొందరు తిరగబడి, పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీకి దిగకతప్పరు. తత్ఫలితంగా పార్టీలో గందరగోళం పెరగడమూ, పార్టీ క్రమశిక్షణ దెబ్బతినడమూ జరగకమానదు. అలా జరిగినట్లయితే, రాబోయే జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చాలనష్టపడుతుందికాబట్టి ఈ మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీగా పోటీచేయడం మంచిది కాదని ముఖ్యులు వాదించారని తెలుస్తూంది.

ముఖ్యంగా శ్రీ సంజీవరెడ్డిగారు ఈ వాదనను లేవదీశారని నమ్మకంగా తెలుస్తూంది. కమిటీలో చాలమంది ఆ వాదనను బలపరిచారట.

పార్టీగా పోటీచేయగల ప్రదేశాలు

శ్రీయుతులు పిడతల రంగారెడ్డి, శీర్ల బ్రహ్మయ్య మొదలయిన వారు కొద్దిమంది మాత్రం ఈ వాదనను వ్యతిరేకించారని తెలుస్తూంది. కొన్ని ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా కాంగ్రెసు పార్టీగానే పోటీచేయవలసిన అవసరం రావచ్చునని వీరు గట్టిగా వాదించారని తెలుస్తూంది.

ఈ వాదన ననుసరించి బాపట్ల, ఏలూరు, చీరాల, బందరు, గుడివాడ మొదలైన మునిసిపాలిటీల్లో కాంగ్రెసు పార్టీగానే పోటీచేయవచ్చునని తెలుస్తూంది.

రష్యా సాయుధ బలాల తగ్గింపునకు ఈడెన్ హర్షం

లండన్, మే 17

సోవియట్ సాయుధ బలాల్లో 12 లక్షల మందిని సోవియట్ ప్రభుత్వం మొన్న తగ్గించడాన్ని బ్రిటిష్ ప్రధాని ఈడెన్ హర్షించారు.

"బ్రిటిష్ ప్రభుత్వం తన సాయుధ బలాలను చాల తగ్గించుకుంది. ఇంకా తగ్గిస్తున్నాము. సోవియట్ ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నాము.

"అందరూ దీనిని అలవరచుకుంటే మా కేంతో ఆధ్యంతరమూ ఉండదు. దీనిని ప్రారంభించినది బ్రిటనే అవడానికి మాకు హక్కున్నదని భావిస్తున్నాను" అని ఈడన్ నేడు కామన్స్ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

"సోవియట్ ప్రభుత్వం తన సాయుధ బలాలను ఇంత ఎక్కువగా తగ్గించుకోవడం బ్రిటిష్ ప్రభుత్వపు పథకాలపై ఏమైనా ప్రభావం కలిగిస్తుందా" అని ఫ్రెడరిక్ బెల్లెంగర్ అనే లేబరు సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ ఈడెన్ అలా అన్నారు.

లంక ప్రధానికి రష్యా, చైనాల ఆహ్వానం

కొలంబో, మే 17

లంక ప్రధాని బండారునాయకేని సోవియట్, చైనా ప్రభుత్వాలు తమ తమ దేశాలు సందర్శించవలసిందిగా ఆహ్వానించాయి.

కొంతకాలం వరకు ఆ దేశాలకు వెళ్ళడం సాధ్యపడదనీ, అత్యవసర ఆంతరంగిక సమస్యలు అనేకం వున్నవనీ, అందువల్ల చాలినంత తీరిక దొరికితేనేగాని వెళ్ళడానికి వీలుపడదనీ, బండారునాయకే నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు. కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి లండన్ వెళ్ళేటప్పుడు తాను మరే దేశమూ వెళ్ళనన్నారు.

సింగపూర్ ప్రధాని డేవిడ్ మార్షల్ లండన్ చర్చలలో తీసుకున్న వైఖరిని ఆయన పార్టీ లేబర్ ఫ్రంట్ బలపరిచింది.

సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో శ్రీ వి.డి. దేశపాండే అరెస్టు

హైదరాబాద్, మే 17

బొంబాయితోపాటు సంయుక్త మహారాష్ట్రను నిర్మించాలని కోరుతూ నేడు జరగబోయే సత్యాగ్రహంలో హైదరాబాద్ శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే అరెస్టయ్యారు.

బర్మానుండి మనకు ఏడాదికి నాల్గు లక్షల టన్నుల బియ్యం దిగుమతి

న్యూఢిల్లీ, మే 17

ఏడాదికి నాల్గు లక్షల టన్నుల చొప్పున మూడేళ్ళపాటు బర్మానుండి మనం బియ్యం దిగుమతి చేసుకోడానికి కాబోలు ఢిల్లీలో త్వరలో ఒప్పందమైనంతకాలం జరుగుతాయి. ఈ విషయాన్ని బర్మా వ్యవసాయమంత్రి నే డిక్కడ తెలియజేశారు.

బస్సు బోల్తాపడి సబ్ ఇన్స్పెక్టర్ మృతి

విజయవాడ, మే 17

నిన్న మధ్యాహ్నం 3 గంటలకు నూజివీడుకు దగ్గర్లో గొల్లపల్లి, మన్నవ పూడి మధ్యలో ఒక బస్సు ఎదురుగా ఎ. డి. కె. నెం. 761 గల బస్సు బోల్తాపడింది. ప్రయాణీకులు లోపలున్నారు. ఈ బస్సు యజమాని నల్లపాటి శ్రీ వెంకట్ విల్సన్ ఇనిస్పెక్టరు మాకు చేరిన సమాచారాన్ని బట్టి బస్సు బరువుగా నున్న సమయంలో ఈ మధ్య మూకగా క్రిందబడ్డారనీ, ఆయనకు గాయాలే బస్సు పడిందనీ తెలుస్తున్నది. ఈ ఇనస్పెక్టరే కూర్చున్న ఇంజనీరుగారికి ఏమీ దెబ్బలు తగలలేదు. బస్సులోవున్న ఇతర ప్రయాణీకులకు కూడా ఏమీ దెబ్బలు తగలలేదని తెలుస్తుంది.

విల్సన్ గారు నిన్న ఉదయం నూజివీడు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఈయన వయస్సు 30 సంవత్సరాలు. ఈ ఘటన సంగతి తెలియగానే విజయవాడ రూరల్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ టి. కృష్ణారెడ్డిగారు అచటికి వెళ్ళి స్వయంగా దర్యాప్తు జరుపుతున్నారు.

పెదరావూరు అగ్నిప్రమాదంలో 350 ఇళ్లు భస్మీపటలం

నష్టం 2 లక్షలకు పైగా ఉంటుందని అంచనా

తెనాలి, మే 16

ఇక్కడకు నూరుమైళ్ళ దూరంలో ఉన్న పెదరావూరు గ్రామం నిన్న మధ్యాహ్నం అగ్నికి అహుతైంది. మొత్తం 350 ఇళ్లు, ఇవి గాక చాలా గడ్డివాములు తగలబడి పోయాయి.

ఈ మంటలతో హోరాహోరీగా తెనాలి ఫైర్ సర్వీస్ వారు పోరాడుతూ వారివల్లగాక గుంటూరు నుండీ చివరకు విజయవాడ నుండీ గూడా ఫైర్ ఇంజన్లకోరకు కబురుచేశారు. అప్పుడు విజయవాడ నుండి - గుంటూరు నుండి - హుటాహుటిగా ఫైర్ ఇంజన్లు బయలుదేరి వెళ్లాయి. మంటలు నిన్నటి సాయంకాలంవరకూ కనుపించుతూనే ఉన్నాయి. ఈ మూడు కేంద్రాలవారు ఒక రోజంతా మంటల నార్పటానికి ఏకధాటిగా పని చేయవలసి వచ్చింది. మొత్తం 2 లక్షలకుపైగా నష్టం సంభవించినట్లు అంచనా వేశారు.

ఇంతమంది నిర్వాసితులకు వసతి లేక ఎండలో చాలా బాధపడుతున్నారు. వీరికి చుట్టు ప్రక్కల గ్రామాలవారు ఆ గ్రామంలోనివారు చేయగల్గిన సహాయం చేస్తున్నారు.

ఈ దుర్ఘటన పరిశీలనకు డి. సైయస్. పి., ఆర్, డి. ఓ., గార్లు వెళ్ళారు. (వి. వి.)

రామవరప్పాడులో అగ్నిప్రమాదం

విజయవాడ, మే 17

ఇక్కడకు సమీపంలో ఉన్న రామవరప్పాడులో నిన్న అగ్నిప్రమాదం ఏర్పడింది. 25 ఇళ్లు 10 గడ్డివాములు, 5 నూళ్ల కొట్టాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సంగతి తెలియగానే విజయవాడ ఫైర్‌సర్వీస్ వారు వెళ్ళి మంటలను వెంటనే అదుపులోనికి తెచ్చారు.

మరాట్వాడాలో 1400 మంది సత్యాగ్రహం

బొంబాయితోకూడిన సంయుక్త మహారాష్ట్ర కోసం

ఔరంగాబాద్, మే 16

మహారాష్ట్రంలో బొంబాయి నగరాన్ని చేర్చాలని కోరుతూ హైద్రాబాద్ రాష్ట్రంలోని మరాఠీ జిల్లాలలో 1400 మంది ఇప్పటి వరకూ సత్యాగ్రహం చేశారు.

ఈ విషయాన్ని నేడు మరాట్వాడా సంయుక్త మహారాష్ట్ర పరిషత్ కార్యనిర్వాహక సంఘం ప్రకటించింది.

కార్యనిర్వాహక సంఘ నాయకులొకరు పత్రికలవారితో మాట్లాడుతూ బొంబాయితో కూడిన సంయుక్త మహారాష్ట్ర సాధనకుగాను బొంబాయికి, ఢిల్లీకి, బెంగాలుకు మరాట్వాడా నుండి సత్యాగ్రహులను పంపిస్తామని చెప్పారు.

తాయ్‌లాండ్‌తో నేరుగా వర్తకానికి రష్యా సంసిద్ధత

బాంకాక్, మే 16

తాయ్‌లాండ్‌లో నేరుగా వర్తకం ప్రారంభించేందుకు సోవియట్ ప్రభుత్వం ప్రతిపాదన చేసిందని తాయ్‌లాండ్ ఆర్థిక మంత్రిత్వ కార్యాలయం వారి వలన తెలుస్తూంది. వస్తుమార్పిడి పద్ధతిలైన గాని, లేదా మామూలు వర్తకసంస్థల ద్వారాగాని ఈ వర్తకం సాగించేందుకు సోవియట్ తన సంసిద్ధతను తెలిపిందని ఈ వర్గాల వారన్నారు.

నాటక ప్రదర్శనాల చట్టం రాజ్యాంగ విరుద్ధం

అలహాబాద్ హైకోర్టు తీర్పు

లక్నో, మే 16

నాటక ప్రదర్శనాల చట్టం (1876) రాజ్యాంగానికి విరుద్ధమని అలహాబాద్ హైకోర్టు ఒక కేసు సందర్భంలో తీర్పిచ్చింది. ఆచట్టం క్రింద నలుగురిపై పెట్టిన కేసులను కొట్టివేసింది.

"ఇద్దా" అనే నాటకాన్ని ఆడకూడదని ప్రభుత్వం నిషేధించగా దానిని ఉల్లంఘించి నాటకం ఆడారని భారత ప్రజా నాట్యమండలి ఆర్గనైజర్ బాబూలాల్ వర్మమీద, ఉర్దూ రచయిత్రి రజియా సజ్జాద్ జహీర్, హిందీ నవలా రచయిత అశ్కుతేలాల్ నగర్, గోకుల్‌చంద్ రస్తోగీ అనేవారలమీద కేసుపెట్టారు.

దీనిపై అలహాబాద్ హైకోర్టు తీర్పుచెబుతూ, బ్రిటిష్ చట్టాలస్థానే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినతర్వాత, నాటకాల ప్రదర్శన చట్టం రాజ్యాంగ విరుద్ధమైపోయిందన్నారు.

"రాజకీయ ప్రతికక్షుల నోరు నొక్కడం, ప్రతిపక్ష రాజకీయాభిప్రాయాలు ప్రజల మనస్సులను కలుషితంచేస్తాయనేధోరణిలోవాదించడం- ఈపద్ధతులు అధికారులలో పెరిగిపోతుండటం మాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పాలకవర్గ అభిప్రాయాలను అంగీకరించనివారందరినీ, శాంతి విచ్ఛిన్నకులుగా చిత్రించిన కాలం మాకు జ్ఞాపకానికి వస్తున్నది" అని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

పూనాలో నిర్బంధంలో నున్న జపాన్ యుద్ధ ఖైదీలలో మొదటిజట్టు రెండువారాలలో స్వదేశం పంపించబడుతారట.

కాశ్మీర్ శాశ్వతంగా భారత భూభాగమే

శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

శ్రీనగర్, మే 17

కాశ్మీర్ భారతదేశ అంతర్భాగమనీ, అది శాశ్వతంగా అలాగే వుండితీరుతుందని ఇక్కడ మాట్లాడుతూ భారత మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

తిరువాన్కూర్ - కొచ్చిన్, పంజాబులు ఎలా భారతీయ ప్రాంతాలో కాశ్మీర్ కూడా అలాంటి ప్రాంతమేనని ఆయన స్పష్టంచేశారు.

అందువలన కాశ్మీర్ మాదని పాకిస్తాన్ అనడంలో అర్థంలేదన్నారు.

ఇక్కడ విదేశ విద్యార్థులగోష్ఠిలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ కాశ్మీరులోయార్థవినమణసంధికి భారతదేశం అంతర్జాతీయ శాంతి ప్రయోజనాల దృష్ట్యా ఆమోదించినమాట నిజమేనన్నారు. ఇంతమాత్రాన కాశ్మీర్‌పై తమకు హక్కులేదని పాకిస్తాన్ అనడంలో అర్థంలేదన్నారు.

పాకిస్తాన్ కాశ్మీర్ ప్రాంతంపై దురాక్రమణచేసి, అభాగాన్ని న్యాయ విరుద్ధంగా తన చేతులో అట్టిపెట్టుకొంటున్నది. ఇంతకుపూర్వం కాశ్మీర్ మహారాజా ఆధీనంలోవున్న ప్రాంతమంతా భారతదేశానికి చెందినదే కాని కొంతభాగాన్ని అక్రమంగా పాకిస్తాన్ ఆక్రమించుకొన్నది.

కాశ్మీర్ భారతదేశంలో చట్టబద్ధంగానూ, న్యాయశాస్త్రపరంగా కూడా విలీనమైంది. ఇతర భారత దేశంతోపాటు కాశ్మీర్ ఇటీవల లక్షిగురాలు మహమ్మద్ నాయకత్వాన అన్ని రకాలుగా ప్రగతిగమిస్తోంది.

తూర్పు పాకిస్తాన్ రాష్ట్రమంతటా దొంగతనంగా దాచిపెట్టిన 1,23,000 మణుగుల ఆహారధాన్యాలను పోలీసులు పట్టుకున్నారు.

1913 ఇండియన్ కంపెనీల చట్టంప్రకారము

1913 సం॥ర ఇండియన్ కంపెనీల చట్టం శెక్షన్ 209 హెచ్ (2) క్రింద నోటీసు :

గుంటూరుజిల్లా తాడేపల్లి పోస్టు, ఉండవల్లి రేవు గ్రామంలో నున్న మెస్సర్స్ గాదె వెంకటసుబ్బయ్య అండ్ కంపెని (ప్రైవేటు) లిమిటెడ్ యొక్క లిక్విడేషన్ సందర్భములో ఈ క్రింది సంతకం చేసినవారు పైన చెప్పిన కంపెనీయొక్క లిక్విడేషను హోదాలో విజయవాడ-1, పార్కురోడ్‌లో నున్న లిక్విడేటరు గారి ఆఫీసులో ది 20-6-1956 తేది సాయంకాలం గం 4 లకు పై కంపెనీని మూసివేయుచూ లిక్విడేటరుగారు సమర్పించు స్టేటు మెంటు ఆఫ్ అకౌంటును చర్చించి ఆమోదించుటకున్నూ కంపెనీ వ్యవహారములన్నియు పూర్తిగా రద్దు అయినట్లు తీర్మానించుటకున్నూ కంపెనీ క్రెడిటర్ల (ఉన్నచో) మరియు కంట్రీబ్యూటర్ల సమావేశమును జరుపుచున్నారని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఫర్ మెస్సర్స్: గాదె వెంకటసుబ్బయ్య అండ్-కో, (ప్రైవేట్) లిమిటెడ్., లిక్విడేటరు.

(సం) ఉపద్రష్ట సూర్యనారాయణ రావు, లిక్విడేటరు : పార్కురోడ్, విజయవాడ. తేది 15-5-'56.

ధాన్యం, బియ్యం నిల్వపై బ్యాంకులిచ్చే అప్పులు

అదుపులో పెట్టవలసిందిగా రిజర్వుబ్యాంకు ఆదేశం

బొంబాయి, మే 17

ధాన్యం, బియ్యం, నిల్వలపై యిచ్చే అప్పులను అదుపు చేయాలని దేశంలోని షెడ్యూల్డు బ్యాంకు లన్నింటిని రిజర్వుబ్యాంకు నేడు ఆదేశించింది.

సరకులపై అతిగా అప్పులివ్వడం తగ్గించవలసిందనీ, ధరలు పెరుగుతాయని సరకు నిల్వచేసే పద్ధతికి పాయపడకూడదని రిజర్వుబ్యాంకు తన ఆదేశంలో తెలిపింది. ఇటీవల కొంతకాలంగా విపరీతంగా పెరిగిపోయిన ధాన్యం - బియ్యం ధరలను అరికట్టడానికి ఉద్దేశించే రిజర్వు బ్యాంకు ఈ చర్య తీసుకుంది. పత్రికలకు విడుదలచేసిన ఈ ఆదేశంలో ఇలా ఉంది :

"బంగారంపైన, ధాన్యం, బియ్యం, నిల్వలపైన యిచ్చే అప్పుల గురించి బ్యాంకులు పంపే కొలవారి నివేదికలు చూస్తే ధాన్యం, బియ్యం నిల్వలపై చాల ఎక్కువగా అప్పులిచ్చినట్లు తేలుతూంది. మార్చి 19 వ తేదీనాటికి ఈ విధంగా యిచ్చిన అప్పులు 11.64 కోట్లుంటే 1956 మార్చి ఆఖరుకు 24.62 కోట్లున్నది. అంటే 111% పెరిగిందన్నమాట.

గత సంవత్సరం కంటె ఈ యేడు ధాన్యం కొంచం ఎక్కువగానే పండినా ధరలు ఎక్కువ పెరిగాయి. ఇటీవలబియ్యం, ధాన్యం ధరలు విపరీతంగా పెరగడానికి కల కారణాలలో వీటిపై బ్యాంకులు యెక్కువగా యిచ్చిన అప్పులు కూడ ఒక కారణంగా కనిపిస్తోంది. అందుచేత బ్యాంకులు ఈవిధంగా ఎక్కువగా అప్పులు యివ్వడం మానుకోవాలి.

ధాన్యం, బియ్యం నిల్వలపై వ్యక్తులకుగాని, కంపెనీలకుగాని లోగడ యిచ్చిన అప్పుపరిమితిని సగదు, ఓవర్ డ్రాఫ్టు, తదితర ఏ రూపాలలోనైనా సరే, ఈ ఆదేశం అందిన పిమ్మట పెంచరాదు.

ధాన్యం, బియ్యం నిల్వలపై అప్పులు యితరఅప్పులతోకలిపి యిచ్చినట్లయితే వాటిని విడదీసి ధాన్యం బియ్యంపై యిచ్చిన అప్పులనే అదుపు చేయాలి.

ఈ ఆదేశం అందిన మీదటధాన్యం, బియ్యంనిల్వలపై రు. 50,000 మించి కొత్తగా అప్పు యివ్వకూడదు.

సరకులఫణలో నూటికి 25 వంతులు బదులు నూటికి 35 వంతులవరకు మినహాయించి అప్పులు యివ్వాలని కూడా రిజర్వుబ్యాంకు ఆదేశించింది.

గత సంవత్సరంలో ఇదే సమయంలో ధాన్యం, బియ్యం నిల్వలపై యిచ్చిన అప్పులకంటె నూటికి 25 వంతులు మించకుండా ఇప్పుడు అప్పులు యివ్వాలని కూడా ఆదేశించింది.

లండన్‌నుంచి వాషింగ్టన్‌కు వెళ్ళడానికి ఐసెన్‌హోవర్ తన స్వంత విమానాన్ని పంపుతారట.

దాఖలుచేయాలన్నప్రతిపక్షం ప్రతిపాదనకు లోక్‌సభలో ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, మే 17

"గుర్తించబడిన ఏ రాజకీయ పార్టీయైనాసరే జమాఖర్చులు చెప్పకుండా తన అభ్యర్థుల నిమిత్తం డబ్బుఖర్చు పెట్టడానికి వీలులేదు" అని ప్రతిపక్షం ప్రతిపాదించిన ఒక సవరణను నేడు లోక్‌సభలో ప్రజాప్రాతినిధ్యం చట్టం సవరణ బిల్లుపై చర్చసందర్భంలో ప్రభుత్వం అంగీకరించింది.

ప్రజాప్రాతినిధ్య చట్టం రెండవ సవరణ బిల్లుపై నేడు లోక్‌సభలో చర్చ కొనసాగింది.

గుర్తించబడిన రాజకీయ పార్టీలు అభ్యర్థులకోసం చేసే ఎన్నికల వ్యయాన్ని ఆ అభ్యర్థుల జమాఖర్చులలో చేర్చి ప్రభుత్వానికి దాఖలుచేయ నవసరం లేదన్న నిబంధనను తీసివేయాలని ప్ర. సో. పార్టీ సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ సవరణ ప్రతిపాదించారు.

సవరణను కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు శ్రీహిరేన్ ముఖర్జీ, హిందూ మహాసభ నాయకుడు శ్రీ ఎన్. సి. చటర్జీ తదితరులు బలపరిచారు. ధన ప్రాబల్యం గల పెద్దపెద్ద రాజకీయ పార్టీల మంచు, గుర్తించబడని చిన్న పార్టీలు, స్వతంత్రులు తట్టుకొని నిలబడలేరని వీరు వాదించారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ (కాం) సవరణను వ్యతిరేకించారు.

శ్రీ ఎన్. సి. చటర్జీ (హిందూ మహాసభ) అభ్యర్థుల ఎన్నికల ఖర్చుకు పరిమితిని నిర్ణయించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పులను ఉదహరిస్తూ రాజకీయపార్టీలను గుర్తించే నిబంధనల విషయంలో ఎన్నికల కమిషన్‌కు అపరిమితమైన విచక్షణాధికారాలను యిస్తే ఆ చట్టం రాజ్యాంగచట్టానికి విరుద్ధమని అన్నారు.

శ్రీ ఎన్. వి. గాడ్గిల్ (కాం) ఎన్నికల కమిషన్‌కిచ్చే విచక్షణాధికారాలు నిరంకుశంగా ఉండకూడదన్నారు. పార్టీలకు డబ్బు ఎక్కడ నుండి వస్తున్నదో తెలుసుకోడానికి ప్రజలకు తావీతుందని అన్నారు.

డాక్టర్ కృష్ణస్వామి (స్వ) ప్రతిపక్ష సవరణను బలపరిచారు.

శ్రీ ఆర్. వెంకట్రామన్ (కాం) మాట్లాడుతూ అభ్యర్థికోసం ఒక రాజకీయపార్టీ 'సాధారణంగా' ఖర్చు పెట్టాలని నిర్దేశించుతూ సవరణ ప్రతిపాదించ వచ్చునన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ (పి. ఎస్. పి.) రాజకీయపార్టీ చేసే ఖర్చులనుఅభ్యర్థులజమాఖర్చులలో చేర్చి చూపనక్కరలేదనే నిబంధనను (4 వ సబ్‌క్లాజు) ఎత్తివేయాలని సవరణ ప్రతిపాదించారు. గత ఎన్నికలలో ప్రభుత్వపక్షం నాయకులుపార్టీకోసంగాక అభ్యర్థులకోసం పనిచేశారన్నారు.

శ్రీ హిరేన్ ముఖర్జీ (కమ్యూ) : శ్రీ కామత్ సవరణను బలపరిచారు. ఎన్నికలకోసం జరుగుతున్న దుబారా వ్యయాన్ని అరికట్టేమార్గం సభవారు చూడాలన్నారు.

మహారాజ రాజేంద్రసింగ్ దేవ్ (స్వ) గుర్తించ బడినవైనా, కాకపోయినా అన్నిపార్టీలకు 4 వ సబ్‌క్లాజుక్రిందమినహాయింపు(జమాఖర్చుల చూపనవసరంలేదని) ఉండాలన్నారు.

చర్చకు శ్రీ పటాస్కర్ సమాధానం చెబుతూ రాబోయే ఎన్నికల దృష్టితో ఈ చర్చ ఘాటుగా జరిగిందన్నారు. 4 వ సబ్‌క్లాజును తొలగించాలన్న శ్రీ కామత్ సవరణను శ్రీ పటాస్కర్ ఆమోదించారు.

ఈ క్లాజును ఉంచటంద్వారా కాంగ్రెసుపక్షంగాని, ప్రభుత్వంగాని ఇతరపక్షాలకంటే ఏదో లబ్ధి పొందదలచలేదన అన్నారు.

శ్రీ కామత్ సవరణను సభవారు ఆమోదించారు.

కరాచీ, మే 16

పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కందర్ మిర్జా ఆగస్ట్ సందర్భన జులైభరకు వాయిదా పడవచ్చునని తెలుస్తున్నది. ప్రధాని మహమ్మదలీ జూన్‌లో వస్తానని, ఆ తర్వాతి బ్రిటన్‌కు వెడుతున్నారగున, మిర్జా ప్రయాణం వాయిదాపడుతుం దంటున్నారు.

టినోపాల్ తెల్ల బట్టలను అత్యంత తెలుపుగా జేయును



తెలుపు, మెరిసే తెలుపు, తెలుపులో అత్యంత తెలుపు. టినోపాల్‌తోమాత్రమే ఇది సంభవమగును. టినోపాల్‌ను ఉపయోగించు లెసువారు మీ తెల్లబట్టల యొక్క రాంతి మరియు మెరుగునకు మీ ఆస్థ్య వదెరుదు. మీ తెల్లబట్టలు అమిరమైన నాణ్యతను గలిగియు నిమిత్తం, టినోపాల్ కొనుచుండుడు.

టినోపాల్

(పేటెంటుపొందినది, కారి తెల్లగా చేయుశక్తి ఒక ప్రత్యేక పదార్థము)

అనుమతిపొందిన కెమికల్స్ అండ్ డైస్టఫ్స్ కో. ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు — ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, బర్కింగ్ హాం పేట, విజయవాడ. సంపాదకవర్గం :— మోటూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంభంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.